## ప్రభుత్వ అభివృద్ధి పథకాల ప్రగతి వేగవంతం చేయాలి



దిశ సమీక్ష సమావేశంలో ఎంపీ, చైర్మన్ మాలోత్ కవిత

16లో..


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 6, డిసెంబర్, 2022 16 పేజీలు


# మహారాష్ట్ర టు నెక్కొండ

మండలంలో దొంగ బండ్ల విక్రయం

మహారాష్ట్ర నుండి దొంగిలించి ఇక్కడ అమ్ముతున్న వైనం

మాజీ కానిస్టేబుల్ హస్తం ఉన్నట్టు సమాచారం ?

నెంబర్ ప్లేట్ తీసేసి యదేచ్ఛగ వాడకం

నెంబర్ ప్లేట్ ఉన్న వాటికి ఫెనాల్టీలు... లేని వాటిని పట్టించుకోని పోలీసులు.

2 లో..



ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:

దొంగ బండ్ల విక్రయానికి నెక్కొండ మండలం అడ్డాగా మారింది. మండలంలోని వివిద గ్రామాలలో నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు చాలా వరకు తిరుగుతున్నాయి. వీటి గురించి ఆరా తీస్తే వేరే రాష్ట్రాల నుండి దొంగలించి ఇక్కడ అమ్ముతున్నట్లు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.మహారాష్ట్ర నుంచి ఓ కానిస్టేబుల్ వాటిని దొంగతనంగా తీసుకువచ్చి మండలంలోని మారుమూల గ్రామాలలో అమ్ముతున్నారు. ఇటీవల పోలీసులు చలాన్ల పేరుతో నెంబర్ ప్లేట్లను ఫోటో తీస్తుండడంతో చాలా మంది వాహనదారులు పోలీసుల ఫైన్‌లకు భయపడి నెంబర్ ప్లేట్లను తొలగిస్తున్నారు.

# కమిషనర్ కన్నీరు



ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

కలెక్టర్ సాక్షిగా వెలుగు చూసిన భేదాలు

2లో..

జనగామ, డిసెంబరు5 ప్రభాతవార్త:

ప్రజావాణిలో కలెక్టర్ ముందే మున్సిపల్ కమిషనర్ కన్నీరు పెట్టుకున్న సంఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ సంఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన జంపాల రజితపై జనగామ ఆర్డీవో మధుమోహన్ మున్సిపల్ కమిషనర్‌ను పనులు చేసుకోనీయకపోను విధులకు ఆటంకం కల్పిస్తూ మున్సిపల్ ఎజెండాకు విరుద్ధంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తుండడం జరుగుతుందని, తనను ఒక అధికారిగా కాకుండా

# ఈ కాజ్వేకు మోక్షమెప్పుడో



బీటలు బారిన కాజ్వేలు

వర్షం వస్తే అంతే...?

ఇబ్బంది పడుతున్న జంట గ్రామాల ప్రజలు



16 లో..

# నిర్లక్ష్యపు నీడలో మినీ మేడారం!



భక్తులతో కిటకిటలాడుతున్న మేడారం పరిసరాలు

ఉలుకుపలుకు లేకుండా మారిన ఆయా శాఖల అధికారులు

అప్రమత్తంగా లేని ఐటిడిఏ అధికారులు

మరమ్మత్తులకు నోచుకోని మేడారం రోడ్లు

భద్రతలు లేకపోవడంతో భక్తుల అవస్థలు

ఇంకా మినీ మేడారం జాతరకు 50 రోజులే గడువు



2 లో..

# మహారాష్ట్ర టు నెక్కొండ

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే అదునుగా భావించిన దొంగలు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలను మారుమూల ప్రాంతాలకు చెందిన వారికి అమ్మి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం.

**మాజీ కానిస్టేబుల్ హస్తం.... ?**

ఈ కానిస్టేబుల్ చరిత్ర వింటే చాలా పెజీలకు పేజీలుగా ఉంటుంది. దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు దొంగ అవతారాలు ఎత్తి చాలా ఇండ్లల్లో సోదాలు చేసి బంగారం డబ్బులను దొంగిలించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ కానిస్టేబుల్ చైన్స్‌స్నాచర్ కూడా. మండలంలో ఇతను తెలియని వారు లేరు అతనిపై చాలా కేసులు నమోదయ్యాయి.. విషయానికి వస్తే మండలంలోని పోలీసు అధికారులు మాత్రం దొంగలపై నిఘా ఉంచడంలో విఫలమయ్యారు. ఇప్పుడు ఆ పోలీసు దొంగా మహారాష్ట్ర నుంచి ద్విచక్ర వాహనాలను దొంగలించి నెక్కొండ మండలంలోని మారుమూల గ్రామాలకు అమ్మడం జరుగుతుంది. సుమారుగా మండలంలో 5 వాహనాలకు పైగా అమ్మినట్లు విశ్వసనీయ సమాచారం.

**నెంబర్ ప్లేట్ తీసేసి యదేచ్ఛగా వాడకం**

ద్విచక్రవాహదారులు తమ సొంత వాహనాలకు పోలీసులు ఫెనాల్టీలకు భయపడి నెంబర్ ప్లేట్ తీసేసి యదేచ్ఛగా ద్విచక్రవాహనాలపై రాకపోకలు జరుపుతుంటారు. దీనిని అదునుగా తీసుకున్న పోలీసుదొంగ మహారాష్ట్ర నుంచి దొంగ బండ్లను దొంగిలించి అమాయకులకు తక్కువ రేట్లలో బండ్లను అమ్మడంతో వారి చెప్పిన మాటలు నమ్మి కొనుగోలు చేసి వారి బుట్టలో పడడం జరుగుతుంది.

**పట్టింపులేని పోలీసులు....**

మండలంలో యదేచ్ఛగా దొంగతనంగా కొనుగోలు చేసిన ద్విచక్రవాహనాలు తిరుగుతున్నప్పటికీ పోలీసులు దొంగ ద్విచక్రవాహనాలు గురి _ంచడంలో విఫలమయ్యారు. మండలంలో పోలీసు అధికారులు మారుమూల గ్రామల్లో కూడా కార్డన్ సెర్చ్ నిర్వహించినా రాజకీయ పైరవీలతో వారికి బండ్లను సరైన ధృవీకరణ పత్రాలు లేనప్పటికీ కూడా వారి బండ్లు వారికివ్వడంతో అసలు యజమాని ఎవరో తెలియని పరిస్తితి ఉంది. కార్డన్ సెర్చ్ కూడా ప్రతీ గ్రామంలో నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనం మండలం హెడ్‌క్వార్టర్‌కి కాకుండా ప్రతీ గ్రామానికి రాత్రి వేలలో కూడా పెట్రోలింగ్ చేస్తూ ఇకనైనా దొంగల ఆగడాలపై అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

# కమిషనర్ కన్నీరు

(మొదటి పేజీ తరువాయి..)

తన కార్యాలయంలోని సిబ్బందిలా చూస్తూ మాట్లాడటం బాధ కలిగిస్తుందని నేరుగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో ధుమోహన్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం చర్చనీయంశంగా మారింది. ఇదిలా ఉండగా ప్రజాసమస్యల కోసం ఏర్పాటుచేసిన ప్రజావాణిలోని అధికారుల మధ్య విబేధాలు రావడం పిర్యాదులు చేసుకోవడంతో ప్రజావాణి దరఖాస్తులు చేసుకోవడానికి వచ్చిన దరఖాస్తుదారులు ఇదేమిటని తీవ్రంగా చర్చించుకోవడం గమనార్హం. ఈఘటనపై కలెక్టర్ విచారణ చేపడుతానని, మున్సిపల్ కమిషనర్‌కు హామీ ఇవ్వడంతో కమిషనర్ కలెక్టర్ టేబుల్ నుంచి వెనుతిరిగి విదులకు హాజరు కావడం జరిగింది.

**కమిషనర్ కంటతడి పెట్టడానికి కారణం:**

సోమవారం మున్సిపల్‌లో సమస్యల గురించి గ్రీవెన్స్ సెల్‌లో పిటిషన్‌రాగా మున్సిపల్ కమిషనర్ చివరి దిక్కు కలెక్టర్ పక్కన ఎడమదిక్కు ఆర్డీవో మధుమోహన్ కూర్చొని పిటిషన్ వచ్చింది రా ఎక్కడ చూస్తున్నావు అని ఆర్డీవో కమిషనర్‌ను అనగా కమిషనర్ కలెక్టర్ చాంబర్ దగ్గరకు వచ్చి ఆర్డీవో నన్ను కావాలనే చాలా రోజుల నుంచి ఇబ్బంది పెడుతున్నారని ఏడ్చుకుంటు వచ్చి కూర్చుంది. కాగా, కలెక్టర్ కలుగచేసుకుని ఏమైనా ఉంటే తన చాంబర్‌కు వచ్చి మాట్లాడాలని తెలిపారు.

**కమిషనర్ వివరణ..:**

తాను వచ్చినప్పటి నుంచి ఆర్డీవో ఒక ఆఫీసర్ లెక్క కాకుండా చీఫ్‌గా మాట్లాడుతున్నాడని, తాను రాకముందు నెల్లుట్ల చెరువులో బతుకమ్మ పండుగ సందర్భంగా లేబర్‌కు 30వేలు ఇవ్వు అని నన్ను ఫోర్స్ చేశాడని, దానికి నేను కౌన్సిల్ తీర్మానం లేకుండా ఇవ్వలేనని తెలిపాను. ఆ తరువాత వారి అటెండర్‌తో ఫోన్‌చేసి వారి ఇంటివద్దకు, ఆఫీస్ వద్దకు లేబర్ పంపించు అన్నాడు. తాను ఫోన్‌చేసి చెప్పొచ్చుకదా ఏమైనా అంటే నువ్వు ఏమి చదువుకున్నావు. ఎక్కడ నీది అని ఎగతాళి చేస్తున్నాడు. జనగామ పట్టణంలో నాకు తెలియకుండా టాస్క్‌ఫోర్స్ కమిటీ పేరుతో బిల్డింగ్‌లు నాకు ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేశారు. నాకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు అంటే ఆర్డీవోను నీకు చెప్పాలా అంటున్నాడు. ఇలా ప్రతీ విషయానికి ఇబ్బందులు పెడుతున్నాడు అని హార్ట్ అయ్యి ఏడ్చాను.

# నిర్లక్ష్యపు నీడలో మినీ మేడారం!

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన మేడారంలో నిర్వహించే మినీజాతరకు సుయం ముంచుకొస్తుంది. ఫిబ్రవరి 1,2,3,4 తేదీలలో మినీ జాతరను పూజారుల సంఘం ప్రకటించింది. అయినప్పటికి ఆయా శాఖల అధికారులు మేడారం జాతర వైపున కన్నెత్తి చూడకపోవడం నిర్లక్ష్యపు నీడను తలపిస్తుంది. మేడారం మినీ జాతర సమీపిస్తుందని ప్రతిరోజు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. మొక్కలు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులు గద్దెలపై కిటకిటలాడుతున్నారు. అంతేకాకుండా జాతర పరిసరాలలో చెట్ల కిందే విడిది చేస్తున్నారు. జాతర పరిసరాలైన ఆర్టీసీ వై. జంక్షన్, చిలకలగుట్ట, జంపన్నవాగు, ఊరట్టం క్రాసు, నార్లాపురం బస్టాండ్ ఏరియా, జనసందోహంతో నిండిపోతుంది. ఆదివారం సెలవుదినం కావడం మూలంగా వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు పొరుగు రాష్ట్రం నుండి భక్తులు దేశవిదేశాల నుండి ప్రముఖులు వాహనాలలో తరలివస్తున్నారు. బుధ, గురువారాలే కాకుండా ప్రతి రోజుగా వేలాదిమంది దాటి లక్షల సంఖ్యలో వచ్చి సందర్శిస్తారని అంటున్నారు. అదికారులు మాత్రం జాతర వైపున కన్నెత్తి చూడడం లేదు. సమ్మక్క సారలమ్మల దర్శనాల ముందు జంపన్న వాగులో పుణ్యస్నానాలు చేసేందుకు నల్లాలను ఏర్పాటు చేశారు. కానీ పారిశుధ్యం, చెత్తాచెదారం పేరుకపోయి ఉంది. దీంతో భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

ఇదిలా ఉండగా మేడారం సమీపంలోని అంతర్గత రోడ్లు ఇసుక లారీలతో ధ్వంసం అయిపోయాయి. కందకాలు పడిన రోడ్లను అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారం రోజుల క్రితం ధ్వంసమైన ప్రదేశాలలో రాళ్ళను సమానంగా చదును చేసి మరమ్మత్తు పనులు చేపట్టకుండా వదిలివేశారు. వాహనాలలో వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. శివరాంసాగర్ చెరువు నుండి ఆర్టీసీ వై. జంక్షన్ వరకు ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి రెడ్డిగూడెం దారి వరకు వెంగళాపురం నుండి కిలోమీటర్ దూరం వరకు రోడ్డంతా అధ్వానంగా మారింది. వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయని, భక్తులు ఆరోపిస్తున్నారు. ఐసీడీ అదికారులు మేడారం వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటున్నారు. మినీ మేడారం జాతర ఇంకా 50 రోజులే మిగిలిందని, అయినప్పటికి జాతర బాధ్యతలు మొత్తం ఐటిడిఏ పీవోనే నిర్వహించాల్సి ఉందని అంటున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మల్టీ పర్పస్ వర్కర్ జెల్ల శ్రీను మృతిచెందడంతో ఆయన అంత్యక్రియల నిమిత్తం స్థానిక సర్పంచ్ దాసి పూలమ్మ రాజ్‌కుమార్ గ్రామపంచాయతీ నుండి 15వ రూపాయల ఆర్థిక సహాయాన్ని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు

**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వైనాల రమేష్ తల్లి కొమురమ్మ మృతిచెందంతో ఆ కుటుంబాన్ని టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ సోమవారం పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి హింగ్లె శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి, స్థానిక ఎంపిటిసి ఓదెల విజయలక్ష్మి రవి, మాజీ సర్పంచ్‌లు మోర్తాల రామారావు, చెన్నామల్ల నర్సయ్య, నాయకులు అంబరకొండ రాజు, వినోద్, శివ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

మాదిగ జేఏసీ చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు డా. బొల్లికొండ వీరేందర్ అన్నారు. 12, 13 తారీకున చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్‌తో జనాశా దామాషా ప్రకారం దేశవ్యాప్తంగా ఎస్టీలకు 20 శాతం రిజర్వేషన్లను కల్పించాలని, తెలంగాణలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని నర్సంపేట డివిజన్ కేంద్రంలో మాదిగ చేసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ విజేందర్ కరపత్రాలను విడదల చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా బిఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జి దుప్పటి కిషోర్, మాదిగ జెఏసి వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల సునీల్, ఆరెపెల్లి సాంబయ్య, కొడారి, కుమారస్వామి, భాస్కర్, రవీందర్, నవీన్, భగవన్, దాస్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు ఇప్పించాలి

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు వరంగల్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు నూక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ దివ్యాంగుల అందరికి ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు ఇప్పించాలని ఎంఆర్వోకు రాతపూర్వకంగా కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుప్పల రజిత, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు ఆంబోతు రాజుయాదవ్, పట్టణ కన్వీనర్, జనగాం లక్ష్మయ్య, నేత నాయకులు, ప్రభాకర్, గాదుల జగ్గయ్య, పులి రమేషన, కుమార్, శంకర్, భూక్య శారద, మోడెం రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితులు తమవంతు ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన గుల్లపల్లి మల్లయ్య ఇటివలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు మృతుడి కుమారుడు అశోక్‌తో పాటు 1998-99వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన తోటి మిత్రులు విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తనవంతు సహాయంగా మిత్రుడికి రూపాయలు పదివేలు అందించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సంగెం శంకర్, పులి దేవేందర్, చింతకింది వంశీ, ఊడ్గుల వేణు, చిలపాక రవి, మేడిపల్లి అశోక్, గులపల్లి రాజారాం తదితరులు ఉన్నారు.

## రైతుల పాలిటి శాపంగా మిషన్‌భగీరథ

**ఖానాపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ రైతుల పాలిటి షాపంగా మారింది. మండల కేంద్రంలో భగీరథ పైప్‌లైన్ లీకేజి 12 ఎకరాల ధాన్యం కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఇది మరువక ముందే మండలంలోని మంగళవారిపేట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి మేయిన్ పైప్‌లీక్ కావడంతో పెద్ద ఎత్తున నీరు రహదారిపై నుండి వెళ్లి అదే గ్రామానికి చెందిన రాగం మల్లేష్ ఐదు ఎకరాల ధాన్యం కొట్టుకొని పోయింది. రైతులు తమకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను, నాయకులను కోరారు.

ఏదేమైనా మాటి మాటికి భగీరథ నీళ్లు లీక్ కావడంతో అధికారుల నిర్లక్ష్యం కొట్టచ్చినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

అన్ని దానాల కంటే గొప్పదానం అన్నదానమని ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 20వ రోజు సోమవారం పురస్కరించుకొని అన్నదాతలుగా ఎడ్ల కోటిలింగం రమల కూతురు హిమబిందు శివకుమార్ పెళ్లి రోజు సందర్భంగా ఆలయ చైర్మన్ నూతన వస్త్రాలు అవకరించగా శిరస్సుపై స్వామివారి నేవైద్యం ఆలయ అర్చకులు నిరాకర సాహూ వేదమంత్రోత్సవాలతో పది రెక్టాంబడిపై జ్యోతులు వెలిగిస్తూ పూజల అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పిస్తూ మూలదరస్వాములకు పాడిన చేయగా అన్నదాత సుఖీబభవ ఆచరణతో దాతలు సంతోష పడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి సేవకులు అన్నదాన పర్యవేక్షకులు మాదారపు చంద్రశేఖర్‌గుప్తా మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప అంటు భక్తులను మూలదార స్వాములను ఆనందపరుస్తు భక్తులు ఇదేవిధంగా ప్రతి సంవత్సరం అన్నదానంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఈశ్వరయ్యగుప్త, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకయ్య, భూపతి లక్ష్మినారాయణ, బీరం రవీందర్‌రెడ్డి, పుల్లూరి కపిల్‌స్వామిగౌడ్, అప్ప సుదర్శన్, రావుల సతీష్, గురుస్వాములు ఆలయ అర్చకులు ఆలయ గుమస్తా దేశి రాము, సాయి, గోపి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా పంట సాగు చేయాలి

**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

రైతులు తమ భూములను పరీక్షలు చేసిన అనంతరం ఏ పంట సాగు చేయాలో తెలుసుకొని సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్ అన్నారు. ప్రపంచ మృత్తిక నేల దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలో రైతు వేదిక భవనంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉషాదయాల్ మాట్లాడుతూ భూములలో విపరీతమైన ఎరువులు పురుగుల మందులు వడటం వల్ల సారంగం కోల్పోతున్నాయని దీంతో పంటలు పండక పోవడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. బూసారం పెంపుదల కోసం చెరువు మట్టి వర్మి కంపోస్టు లాంటి ఎరువులను వాడాలని ప్రతి సంవత్సరం భూసార పరీక్షలు చేసుకున్న అనంతరం పంటలు సాగు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి మోతె కళావతి, ఏడిఎ అవినాష్‌వర్మ, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ గంప రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం రాత్రి నెలకొంది స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చింతకాయల చంద్రమౌళి అనే వ్యక్తి సమీప మండల కార్యాలయం నుండి ఇంటికి వస్తున్నారన్నారు. ప్రధాన రహదారి పక్కనే నిల్చున్న అతనిని అటు వైపుగా వేగంగా వస్తున్న ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టిందన్నారు. ఖమ్మం జిల్లా గోపాలపురంకు చెందిన ఉదయ్ అనే వ్యక్తి వాహనం నడుపుతున్నట్లు స్థానికులు గుర్తించారు. గాయాలైన బాదితున్ని వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారన్నారు. తలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజిఎంకు పంపించారన్నారు. కాగా ప్రమాదానికి కారకుడైన వ్యక్తిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. దీంతో వనమాలకనపర్తి, ధర్మసాగర్ ఏఈలు బస్కె సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దుప్పట్లు పంపిణి చేసిన పల్లె సుజాత ప్రభాకర్ దంపతులు



**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 05**
వేలేరు గ్రామ పంచాయితీ లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు ఆశా కార్యకర్తలకు వేలేరు రిటైర్డ్ హెచ్‌ఎం సారా రాజయ్య సూచన మెరకు పల్లె సూజాత ప్రభాకర్ దంపతులు సోమవారం దుప్పట్ల పంపిణి చేశారు. సర్పంచ్ కాయిత మాధవరెడ్డి మాట్లాడుతూ రిటైర్డె ప్రధానోపాధ్యాయులు సార రాజయ్య కుటుంబ సభ్యులు గతంలో రూ. లక్ష వెచ్చించి ప్రైమరీ స్కూల్ లో సరస్వతి మాత విగ్రహన్ని ప్రతిష్టించడం జరిగిందని అన్నారు. రూ.50లు హైస్కూలు డెవలప్మెంట్ కు అందించిడం జరిగిందని పేద విద్యార్ధులకు కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ పంచాయితీ కార్యదర్శి రవికుమార్ గ్రామ పంచాయితీ సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామస్దులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 5:**
వరంగల్ తూర్పు బిజెపి నాయకులు ఉరుసు బొడ్రాయి కి చెందిన మండ సురేష్ తండ్రి సారంగపాణి ఇటివలే స్వర్గసుర్దలు అయ్యారు. సోమవారం నిర్వహించిన దశదిన కర్మకు వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెడ్ కుసుమ సతీష్ బాబు పాల్గొని వారి కుటుంబనికి ప్రగాఢ సత్తపం తెలియజేశారు. అనంతరం అయన చిత్రాపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు మాచర్ల దీన్ దయాల్ మైదం వీరస్వామి తదితర కార్యకర్తలు తదితరులు.

## ఘనంగా ధరణి ధినోత్సవ వేడుకలు



**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 05:**
రైతుల భూసారాన్ని కాపాడుకోవాలని ఏఈఓలు బాబు శరత్ చంద్ర శల్వా అన్నారు. సోమవారం మండలంలో ఆయా గ్రామ రైతుల వేదికలలో ప్రపంచ మృతిక దినోత్సవాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏఈఓలు మాట్లాడుతూ వ్యవసాయ మనుగడకు హూమి ప్రాముఖ్యతను వివరించారు. నేలలో సారం కాపాడుకునేందుకు సేంద్రియ ఎరువు లు పశువుల వానపాముల ఎరువులు అధిక మోతాదులో వేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. పచ్చిరొట్ట ఎరువు (జీలుగ జనుము)ను పెంచి కలియ దున్నడంతో భూమి ఎంతో సారవంతమవుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరన అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి పీచర రైతుల కో ఆర్డినేటర్ హన్మకొండ రాజు రైతుల తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ వ్యవసాయ మృతిక దినోత్సవం ఘనంగా ఏర్పాటు

**ప్రభాతవార్త ఎల్కతుర్తి డిసెంబర్ 05**
ప్రభతవార్త ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులకు వివిధ పంటల కోసం సమావేశాలు ఏర్పాటు చేసి రైతు వేదికలలో పంటల లాభానష్టాల పై ఏర్పాటు చేసి ఈ సందర్బంగా ఎఓ రాజకుమార్ మాట్లాడుతూ పంటల దిగుబడిలో ఆదామ హెచ్చుతగ్గులు విషయాలపై స్పందిస్తూ ప్రతి ఏడు మిర్చి మొక్క జోన్న తగు విషయాలలో స్పందిస్తూ భూమి సారాశం విషయాలపై మాట్లాడారు. ప్రతి ఏడు భూమిలో ఉన్న మట్టి సాంద్రతపై తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు శ్రీకే దామోదర్ రెగ్గి మండల వ్యవసాయ అధికారి ఎం రాజ్ కుమార్ వైస్ ఎంపిపి తంగేడ నగేష్ ఎంపిటిసి కడారి రాజు దామెర ఎంపిటిసి గొర్ర ఆదాం వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణి తిరుపతి రోజా మొదలగు వారు పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

**ఐనవోలు,ప్రభాతవార్త**
ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నందనం ఆకేరు వాగులో అక్రమంగా ఇసుక తవ్వి రవాణా చేస్తున్నారు. సమాచారం మేరకు ఆకేరు వాగు వద్ద ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని అట్టి యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఇసుకను అక్రమంగా తరలిస్తే సహించేదిలేదని హెచ్చరించారు.

# ఎస్‌ఎఫ్‌ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 5 ప్రభాతవార్త :**
ఈనెల 13నుంచి 16వరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటిలో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ మహాసభలను జయప్రదం చేయాలని సోమవారం కేయూలో ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల వాల్‌పోస్టర్స్‌ను మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొ.కె.నాగేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించడం లేదన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థులు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓయూలో నిర్వహించే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్, ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి మూలవేణు, అధ్యక్షులు హతిరాం, రోహిత్, స్టాలిన్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## ట్రాన్స్‌ఫార్మర్ రాగివైర్‌ను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు



**ఐనవోలు,ప్రభాతవార్త**
ఓ వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ రాగివైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న సోమవారం తెలిపారు.ఎస్సై తెలిపిన కథనం ప్రకారం వనమాలకనపర్తి గ్రామ శివారులో నోముల యాదగిరి వ్యవసాయ బావి వద్ద రైతులకు సంబందించిన ఎస్ఎస్68-25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ రాగివైర్‌ను ఈ నెల 3వ తేదీన రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు.ఇట్టి విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారులకు నోముల యాదగిరి సమాచారం అందించారు

## ఎ.బి.వి.పి. రాష్ట్ర మహసభకు భారీగా తరలి రావాలి

**..వరంగల్ మహనగర కార్యదర్శి ఆరేపల్లి సుజిత్**




**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 05:**
అఖిల భారతీయ విద్యార్ది పరిషత్ వరంగల్ మహనగర శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 9,10,11న జగిత్యాలలో జరగబొయే 41వ అఖిల భారత విద్యార్ది మహ సభలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్దులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎ.బి.వి.పి వరంగల్ మహనగర కార్యదర్శి ఆరేపల్లి సుజిత్ పిలుపునిచ్చారు. సోమవారం రాష్ట్ర మహసభల గోడప్రతులను విద్యార్ది సంఘల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్దులను జాతీయ వాదులుగా తీర్చిదిద్దే ఏకైక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవిపి కాబట్టి అందరు కూడా ఈ మొక్క రాష్ట్ర మహసభల్లో పాల్గొని రాష్ట్ర మహసభలు విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విభాగ్ టెక్నికల్ సేల్ కన్వీనర్ యశ్వంత్ ఎబివిపి నామకులు శివ రుద్ర అరుణ్, శ్రవణ్ కుమార్ తదితర కార్యకర్తలు పాల్లోన్నారు.

## పోలీస్ కమిషనర్లకు శుభాకాంక్షలు తెలిపిన రాజనాల



**పోచమ్మ మైదాన్, డిసెంబరు 5 ప్రభాతవార్త**
వరంగల్ పోలీస కమిషనర్‌గా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించిన ఏవి.రంగనాథ్ ఐఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి ఐ జీ ని మర్యాదపూర్వకంగా కలిసి బోకేను అందించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి ప్రజానీకానికి ఎనలేని సేవలు అందించి మంచిపేరు ప్రఖ్యాతలు సంపాదించుకని బదిలీపై వెళ్లుతున్న సందర్భంగా వీడుకోలు శుభాకాంక్షలు తెలియచేసానని తెరాస రాష్ట్రనాయకులు రాజనాల శ్రీహరి తెలిపారు.

పరకాల వార్త

# ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

**ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఎర్రబెల్లి**

*రాయపర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని కిష్టాపురం వీఆర్ గార్డెన్స్‌లో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్దలతో పూజలు చేస్తే ఏదైనా సాధ్యం అవుతుందని మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అయ్యప్పస్వాములు దీక్షను కొనసాగించాలని 40 రోజులకు పరిమితం చెయ్యద్దని మంత్రి అన్నారు. పాపాలు చేసిన వారి ఫలితాలు తాత్కాలికం. మనం మంచి చేస్తే



ఫలితం మనకు దక్కుకున్నా... మన పిల్లలకు దక్కుతుందని అన్నారు. సుమారు 40 ఏళ్ల నుండి పడిపూజ చేస్తున్నానని మంత్రి దయాకర్‌రావు తెలిపారు. తొర్రూరులో 14వ తేదిన పెద్ద ఎత్తున పడిపూజ జరుగుతుందని అయ్యప్పస్వాములు అందరు పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

# శివాలయ ధ్వజరోహణ పూజల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

*పర్వతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మంత్రి స్వగ్రామం పర్వతగిరి పర్వతాల శివాలయం ధ్వజారోహణ పూజల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వతగిరిలో పర్వతాల శివాలయాన్ని సోమవారం సందర్శించి పనుల పురోగతి పర్యవేక్షించారు. దాదాపు 850 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ శివాలయం కోసం ఇప్పటికే ఐదు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసి గుట్టమీద ఆలయం నిర్మించారు. దేవాదాయ శాఖ నుంచి 70లక్షల రూపాయలు మంజూరి కావడంతో ఆ నిధులతో భక్తులకు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. 2023 జనవరి 26వ తేదిన పర్వతాల గుడి శివాలయం ప్రారంభోత్సవం చేయనుండగా సోమవారం ద్వజ స్థంబ ఆరోణ చేశారు. అప్పటిలోగా గుట్టమీద ఆలయానికి కావాల్సిన విద్యుత్, మంచినీటి వసతి, రవాణా, భక్తుల సదుపాయాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కల్లెడ రామ్మోహన్‌రావు మంత్రికి వివరించారు. శివాలయం చుట్టు పక్కల ఉన్న దాదాపు 200 గ్రామాల నుంచి 2023 జనవరి 26వ తేదిన జరిగే ఆలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శివాలయానికి వచ్చే భక్తుల వాహనాలను నిలిపేందుకు విషాలమైన స్థలంలో పార్కింగ్ సదుపాయం కల్పన కొనసాగుతుందన్నారు.

# సైన్స్‌ఫేయిర్‌లు విద్యార్థుల విజ్ఞానం పెంచుటకు దోహద పడతాయి

**జాతీయ స్థాయిలో నెంబర్‌గా మనం నిలవాలి**

*రాయపర్తి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

విద్యాతో పాటు ప్రతి విద్యార్థి ఏదో ఒక రంగంలో ప్రత్యేక రాణించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని విద్యార్థుల ఆవిష్కరణ ప్రదర్శనలు చూశారు. విద్యార్థులను వారి ప్రదర్శనల గురించి అడిగి తెలుసుకొని అభినందించారు. ఇలాంటి ఆవిష్కరణలు దేశానికి ఎంతో అవసరమన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో




ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఏదో ఒక దానిలో రాణించాలని అన్నారు. సైన్స్ ఫేయిర్ చాల ముఖ్యమని దీని వల్ల విజ్ఞానం బాగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, జడ్పిటిసి మార్గం బిక్షపతి, జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి కే. శ్రీనివాస్, ఆల్ఫోర్స్ స్కూల్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, జిల్లా డీసీఈబీ సెక్రటరి గారే కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలకకు ప్రథమ స్థానం

*పర్వతగిరి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



వర్ధన్నపేట ఆల్‌ఫోర్స్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన ఏడవ తరగతి బాలిక ఏ భానుశ్రీ స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్ యూజింగ్ సాయిల్ సెన్సర్ ప్రాజెక్టును ప్రదర్శించి జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. మండల ఎంఇవో చదువుల సత్యనారాయణ, ఎంఎన్‌వో లింగారెడ్డి, సైన్స్ టీమ్ మెంబర్లు వీ.కృష్ణమూర్తి, పాఠశాల స్పెషల్ ఆపీసర్ మాధవి, ఉపాధ్యాయునీ బృందం భానుశ్రీకి, గైడ్ టీచర్స్ బి.దేవిన, ఏ.కల్పనను అభినందించారు.

# గొంతమ్మ జాతరకు సదుపాయాలు కల్పించాలి

**-కలెక్టర్‌ను కలిసిన నాయకపోడ్ సేవా సంఘం నాయకులు**

*భూపాలపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు. గొంతమ్మ జాతరకు నీరు, విద్యుత్, రహదారి నిర్మాణం గుట్టపైకి వెళ్లేందుకు మెట్లు ఏర్పాటు చేయాలని



వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి కాటారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశానికి నాయకపోడ్ జిల్లా కమిటీ హాజరు కావాలని సూచించినట్లు నాయకపోడ్ సేవా సంఘం ప్రతినిధులు తెలిపారు. జాతరకు సహాయ సాకారాలు అందించనున్నట్లు వెల్లడించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా పోడు భూముల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వీలైనంత వరకు సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూస్తామని తెలిపినట్లు వారు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెల్లంకొండ పోచయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు నాగరాజు, మంగయి, సడవలి, గాదె రాజు, మంతా నాగరాజు పాల్గొన్నారు.

# సింగారంలో ఘనంగా లక్ష్మీదేవర పట్నాలు

*మహముత్తారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

మహముత్తారం మండలంలోని సింగారం గ్రామంలో ఆదివాసీ నాయకపోడ్ కులస్థుల ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవర పట్నాలు, బోనాలను నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుంచి ఆదివాసీ నాయకపోడ్ కులస్థులు లక్ష్మీదేవర ఆటపాటలతో శివసత్తుల పూనకాలతో మారుమ్రోగింది. లక్ష్మీదేవర వద్ద పట్నాలు వేసి, బోనాలు పోసి గుడి ఆవరణ చుట్టూర కుటుంబ సభ్యులతో బోనాలెత్తుకొని ప్రదక్షిణలు చేస్తూ పాడి పంటలు, పిల్ల జెల్లా అందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. నాయకపోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కండెల రాంచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, పూజారులు బెల్లంకొండ లక్ష్మయ్య, బెల్లంకొండ సమ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ పోచయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు గుంటి నాగరాజు, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి తోట రాధకృష్ణ, మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోయినా పట్టించుకునే నాథుడే కరవు

**-విద్యుత్ అధికారుల నిరక్ష్యానికి పరాకాష్ట**

*మల్హర్‌రావు, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

ప్రాణాలు పోయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని తమ సమస్యను పరిష్కరించాలని అనేక సార్లు విద్యుత్ ఏఈ, లైన్ ఇన్స్‌పెక్టర్‌కు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మేనం సత్యనారాయణ సోమవారం విలేకరుల ఎదుట కన్నీటి పర్యంతం అయ్యాడు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ..తన ఇంటికి సమీపంలో తక్కువ ఎత్తులో విద్యుత్ వైర్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని విద్యుత్ తీగలకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, వీరి నిర్లక్ష్యం మూలంగా తనకు కూలి పనికి వచ్చిన వ్యక్తి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి తమ కుటుంబం ఆర్థికంగా నష్టపోయి తీవ్ర మనోవేదనకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరానికి కాళ్లు అరిగేల తిరిగినా ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరానికి కృషి చేయాలని సత్యనారాయణ కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే చల్లా



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
రాష్ట్ర ఐటి శాఖామాత్యులు, తెరాస వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని హైదరాబాద్ ప్రగతి భవనంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నడికూడ మండల రైతుబంధు కన్వీనర్ సుదాటి వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కి ప్రపంచ మృత్తిక నేల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ నడికూడ మండలానికి మండల కార్యాలయం, పోలీస్‌స్టేషన్ మంజూరి చేయాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.




## పోలీస్ కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్, కమీషనర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ పోలీస్ కమీషనరేట్ నూతన పోలీస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఏవి.రంగనాథ్ హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హనుమంతు, గోపితో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం అధికారులతో పలు విషయాలపై ముచ్చటించారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

### డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని, మనువాదుల కుట్రలతో భారత రాజ్యాంగాన్ని సరైన దిశలో పాలకులు అమలు చేయడం లేదని దళిత బహుజన ఫ్రంట్ కార్యదర్శి చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహ సెంటర్‌లో దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో ముద్రించిన భారత రాజ్యాంగ హక్కుల ప్రచారోద్యమ కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ ఇరవై ఆరు నుండి జనవరి 26 వరకు డీబీఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ ఆరు అంబేద్కర్ వర్ధంతి,, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్విజ్ పోటీలు, అంబేద్కర్ జీవిత చరిత్ర రాజ్యాంగ హక్కులు, జనవరి మూడు మాత సావిత్రిబాయి పూలే జయంతి, సమానత్వం కోసం నడక, గ్రామీణ ప్రాంతంలో ఉపాధిహామి కూలీలకు కనీస వేతనాలు, పని కోసం దరఖాస్తులు, పెండింగ్ వేతనాలు, దళిత కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, దళిత బంధును, దళిత కుటుంబాలు పొందే విధంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, డీబీఎఫ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, మేకల అనిత, లింగస్వామి, చంచు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల త్యాగాలు మరువలేనివి




**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టు పాత్ర కీలకమైందని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం తెలంగాణ ఉద్యమ జ్ఞాపకాలను నెమరు వేసుకునే కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా కలం సైనికులకు సలాం ఈ రోజు జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ ప్రాణాలను అర్పించిన జర్నలిస్టులకు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జర్నలిస్టులు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ వాణిని గట్టిగా వినిపించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా చేయూతనిస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో తెలంగాణ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి బృహత్తర కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. అన్ని పార్టీలను ఒక వేదికపై ఏకం చేసిన ఘనత జర్నలిస్టులకే దక్కుతుందన్నారు. 2000 మందితో ఢిల్లీ వేదికగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు చేసిన ఉద్యమ పటిమను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మారుతి సాగర్, బిఆర్ లెనిన్, కేశవమూర్తి, వెంకట్, శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల రక్షణకు చర్యలు చేపట్టాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
వరంగల్ నగరంలోని ఆడపిల్లలకు మరింత రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని నగర పోలీస్ కమీషనర్ రంగనాథ్‌కి ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు విజ్ఞప్తి చేశారు. నయీమ్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లా విద్యార్థినిపై అత్యాచారయత్నం జరిగిన నేపథ్యంలో వరంగల్ నగరంలోని ఉమెన్స్ హాస్టల్స్ పై కాలేజీ జోన్ నయీమ్‌నగర్ లాంటి ఏరియాలపైన ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సంఘటన జరిగినప్పుడు హడావుడి చేస్తున్నారు కానీ మహిళల రక్షణ కోసం పూర్తి స్థాయిలో దీర్ఘకాలిక చర్యలు చేపట్టడం లేదని అభిప్రాయపడ్డారు. మహిళా హాస్టల్స్ ఉన్న ఏరియాలో నిఘాని బలోపేతం చేయడంతో పాటు హాస్టల్స్ నిర్వాహణకి నిబంధనలు తయారు చేయాలని పోలీస్ యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. షీటీమ్స్ ఇంట్రాసెప్టర్ గస్తీ ఉన్న విద్యార్థులపై అత్యాచారాలు ఆగటం లేదు కాబట్టి మహిళల రక్షణ కోసం మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా వేదిక నాయకులు చిన్నాల యశ్వంత్‌యాదవ్, రాధకృష్ణ పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ విఫలం



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
టిపిసిసి అధ్యక్షులు శ్రీరేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్త జిల్లా కేంద్రాలలో రైతు వ్యవసాయ భూమి సమస్యలపై ధర్నా కార్యక్రమంలో భాగంగా సోమవారం హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ ఏకశిల పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు, వ్యవసాయ, భూమి సమస్యలపై నియమించబడిన హన్మకొండ జిల్లా ఇంచార్జి, మాజీ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతర హన్మకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లకి వినతి పత్రం సమర్పించారు. 2018 ఎన్నికల ముందు కూడా పంటల రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి వరకు రుణమాఫీ చేయకపోవడం వలన 16లోల మంది రైతులకు పైగా ఎలాంటి రుణం పొందకుండా బ్యాంకుల బ్లాక్ లిస్టులోకి వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా 47లక్షల 40వేల మంది రైతులకు 24738 కోట్ల బకాయిలు అన్ని బ్యాంకర్ల నివేదిక చెప్తున్నది, కానీ ఇప్పటి వరకు కేవలం మాఫీ చేసింది. మాత్రం 37 వేల రూపాయల వరకు 763 కోట్లు మాత్రమే చేసింది. ఇంకా 24 వేల కోట్లు మాఫీ చేయాల్సి వున్నా మాఫీ చేయకపోవడం వలన రైతులకు కొత్త రుణాలు అందకా ప్రైవేటు అప్పుల ఊబిలో వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వరంగల్ వెస్ట్ ధర్నా కార్యక్రమ కోఆర్డినేటర్ చీమల వెంకటేశ్వర్లు, వరంగల్ ఎంపిగా పోటీ చేసిన అభ్యర్థి దొమ్మాటి సాంబయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మీపథకాలు పేదలకు కొండంత భరోసా



పోచమ్మ మైదాన్, డిసెంబరు 5 ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో భాగంగా గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 24వ డివిజన్‌కు చెందిన నలుగురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన 2,83,500 విలువగల చెక్కులను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, స్థానిక కార్పోరేటర్ ఆకుతోట తేజస్వి శిరీష్ చేతులమీదుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే నరేందర్, స్థానిక కార్పోరేటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏ.నతీష్‌కుమార్, ముఖ్యనాయకులు శివరాజ్, కిరణ్‌కుమార్, మదన్, సోను పాల్గొన్నారు.

**- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ.**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గానికి చెందిన 39మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 25,17,500 విలువైన చెక్కులను శివనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నరేందర్ అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ పేదలకోసం సీఎం కేసీఆర్ గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా పేద వైద్యానికి ఎంతో మేలు చేస్తున్నారన్నారు. సమైక్యపాలనలో పైరవీలు ఉండేవని, స్వరాష్ట్రంలో నేరుగా ఫలాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు గందెకల్పన నవీన్, వల్లం పద్మరవి, గుండేటి నరేంద్రకుమార్, పీఏసీఎస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, తెరాస సీనియర్ నాయకుడు నీలం రాజ్‌కిషోర్, మాజీ కార్పోరేటర్ కుందారపు రాజేందర్, ఇతర చైర్మన్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేల తల్లిని కాపాడుకోవాలి

## జిల్లా వ్యవసాయా అధికారిని ఉషాదయాల్

**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

మానవాలి మనుగడకు మూలకారమైన నేల తల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా వ్యవసాయాధికారిని ఉషాదయాల్ అన్నారు. ప్రపంచ మృతిక దినోత్సవ వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. చెన్నారావుపేట, అమీనాబాద్, జల్లి గ్రామాల్లో ఉన్న రైతు వేదికల్లో ఈ వేడుకలు కొనసాగించారు. ఈ సందర్భంగా ఇందులో పాల్గొన్న జిల్లా అధికారిని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ విరివిగా ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. త ద్వారా వాతావరణం కలుషితంతో పాటు పంట దిగుబడి రావడం లేదన్నారు. వీటిని నియంత్రించేందుకు రైతులు సేంద్రీయ ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. నేలతల్లి సురక్షితంగా ఉంటనే నాణ్యమైన పంటలు వస్తాయన్నారు. ఇందుకోసం వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ భూసారాన్ని పెంచుకోవాలన్నారు. అంతేగాక ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి



భూమి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి మండల కోఆప్షన్ ఎంఎ గఫర్, ఆర్ఎఆర్ఎస్ సైంటిస్టు వీరన్న, ఎస్ఎఫ్ఎస్ఎం కన్సల్టెంట్ సారంగంతో పాటు రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులపై టాస్క్‌ఫోర్సు అధికారుల ఆకస్మిక తనిఖీ

### - ఓ రేషన్ షాపు సీజ్



**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

రేషన్ షాపులపై టాస్క్ ఫోర్సు అదికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఓ రేషన్ షాపు సీజ్ చేసిన సంఘటన మండలంలోని నందిగామ గ్రామంలో చోటుచేసుకుంది. టాస్క్‌ఫోర్సు సీఐ రాకేష్, డీటీసీఎస్ రవీందర్ కథనం ప్రకారం సోమవారం మండలంలోని నందిగామ రేషన్‌షాపై ఆకస్మిక తనిఖీలు చేపట్టగా సుమారు 13క్వింటాళ్ల బియ్యం రికార్డులకు స్టాక్కు తేడా ఉండటంతో ఆ షాపును సీజ్ చేయడంతో పాటు పక్క రేషన్ షాపుకు సరుకును అప్పగించినట్లు వారు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రానికి చెందిన రేషన్ షాపు సైతం తనిఖీలు నిర్వహించడంతో పాటు మండల కేంద్రానికి చెందిన రేషన్ షాపు యజమాని సమీప గ్రామమైన కొండాయిల్‌పల్లి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీలో రేషన్ సరుకులు ప్రజలకు అందజేస్తున్న క్రమంలో అక్కడికి వెళ్లిన అధికారులు ప్రజల సౌకర్యార్థం కోసం వారికి అందుబాటులో ఉండేవిధంగా రేషన్ షాపును కొనసాగించడం మంచిదే కాని దీనికి సైతం సంబందిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించడంతో పాటు స్టాకు బోర్డుపై వివరాలు ఎప్పటికప్పుడు తెలిసే విధంగా నమోదు చేయాలని వారు తెలియజేశారు. ఈ తనిఖీలో టాస్క్‌ఫోర్సు సిబ్బంది, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ దందాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అటేండర్ విజయ కుమారులు అక్రమదందాలకు పాల్పడుతున్నారని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విజయ అనే అటేండర్ విధుల్లోకి ఉంటూనే తన యొక్క కుమారులైన సందీప్, ప్రశాంత్‌లు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే ఈసీ,సీసీ, మ్యారిడిగేజ్, కళ్యాణలక్ష్మి, రిజిస్ట్రేషన్, ఇతరేతర రిజిస్ట్రేషన్‌లు చేస్తామని ప్రజలని ప్రలోభాలు చేస్తూ సబ్ రిజిష్టర్ మేము చెప్పింది చేస్తారని రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే ఉండుకుంటు రిజిస్ట్రేషన్ల నిమిత్తం వచ్చిన వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులను తీసుకుంటూ పబ్బం గడుపుతున్న అటేండర్ విజయ కుమారులు ఇట్టి విషయంపై అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్‌మాదిగ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దిడ్డి ప్రార్థసారథి, ఎబీఎస్ఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి గుర్రం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఖాల కాల్వలో పూడిక తీత పనులు ప్రారంభం



**ఖానాపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

జిల్లాలోనే ధాన్యాగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు క్రింద పంట కాల్వలో పూడిక తీత పనులను సోమవారం ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు పూడిక తీత పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. రబిలో చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు అక్రమంగా సాగునీరు అందించాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, వైస్ఎంపిపి ఉమారాణి ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రవీణ్, శృతి పూర్ణచందర్‌తో పాటు కుంచారపు వెంకటరెడ్డి, గంగాధర్ రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఉపాధ్యాయుల సర్దుబాట్లను రద్దు చేయాలి



**నర్సంపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

జిల్లాలో చేపట్టిన అక్రమ సర్దుబాటు(డిప్యూటేషన్లను) రద్దు చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార్ల రవీందర్ జిల్లా కార్యదర్శి కునమల్ల కొమ్మాలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల అక్రమ రద్దు బాట్లు రద్దు చేయాలని 8న డీఈవో కార్యాలయం ఎదుట డీటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కలపత్రాలను సోమవారం మండలంలోని యూపిఎస్ ముత్తోజిపేట, ఉన్నత పాఠశాల ఇటుకాలపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దార్ల రవీందర్, కొమ్మాలు మాట్లాడుతూ విద్యాశాఖ ఉత్తర్వులకు విరుద్దంగా జిల్లా విద్యాధికారి ఇష్టారాజ్యంగా వర్క్ అడ్జెస్మెంట్ చేశారన్నారు. అక్రమాలపై వినతిపత్రాలు అందించి ఫలితం లేని కరుణంగా దర్నాకు పునుకోవడం జరిగిందన్నారు. ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూజారి రవి, వెంకటేశ్వరప్రసాద్, గోపాల్‌రావు, వీరేందర్, శోభారాణి, నర్సింహాం, సుధాకర్, సారయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘంలో విచరణ చేపట్టిన అధికారులు

**చెన్నారావుపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా అధికారులు సోమవారం సందర్శించారు. సొసైటిలో గతంలో అందించిన రుణాల పంపిణిలో పలు అవకతవకలు నెలకొన్నాయంటూ అందిన ఫిర్యాదు మేరకు జిల్లా సహకార శాఖ ఆదేశాల మేరకు నెక్కొండ, నర్సంపేట, సహకార శాఖల నోడల్ అధికారులు కీరునాయక్, శ్రీనివాసరావు, నాగనారయణలు సొసైటిని సందర్శించి అందుకు సంబందించిన రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. 2018కి సంబందించిన రుణాల పంపిణిపై సొసైటి సీఈవో చిట్టె రవితో వివరాలు తెలుసుకున్నారు. ఇవే కాకుండా పూర్తి ఆధారాల రికార్డులు సమర్పించాల్సిందిగా వారు పేర్కొన్నారు. జిల్లా అధికారులు సొసైటిని వి చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.



# బ్యాంకు ఖాతా నెంబర్‌ను గోప్యంగా ఉంచుకోవాలి

**నల్లబెల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ప్రతి వ్యక్తి తన వ్యక్తిగత బ్యాంకు ఖాతా నెంబర్‌ను గోప్యంగా ఉంచుకొని స్టే అలర్ట్, స్టే సేఫ్ అనే విధంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ నల్లబెల్లి బ్రాంచి మేనేజర్ తేళ్ల జనార్ధన్, సూచించారు. మండల కేంద్రంలోని బ్యాంకు కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఇందులో భాగంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం బ్యాంకుకు సంబందించిన పాస్‌వర్డ్, ఓటీపీ, ఏటీఎం నెంబర్, ఏటీఎం పిన్‌తో పాటు బ్యాంకు ఖాతా నెంబర్ వివరాలు ఎవరికి తెలియజేయకూడదని అలా తెలియజేయకుండా గోప్యంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. మీ బ్యాంకుకు సంబందించిన వివరాలను ఇతరులకు తెలియజేయకుండా గోప్యంగా ఉంచడం ద్వారా మీ బ్యాంకు ఖాతాలోని డబ్బులకు రక్షణ ఉంటుందని ఆయన తెలిపారు. బ్యాంకు నుండి అధికారులు మీకు, మీ ఫోన్‌కు బ్యాంకు సంబందించిన వివరాలు అడగరని అలా అడిగినట్లయితే అబద్దపు ఫోన్‌కాల్‌గా భావించి వివరాలు చెప్పకూడదన్నారు. ఖాతా దారునికి తెలియకుండా మీ ఖాతాలోని డబ్బులు అపహరణ జరిగినట్లయితే నేరుగా బ్యాంకు అధికారులను సంప్రదించడంతో పాటు పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. దీంతో తగు న్యాయం పొందవచ్చని సూచించారు. అందుకే స్టే అలర్ట్ స్టే సేఫ్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చామల నిఖిల్, క్యాషియర్ నవీన్, సిబ్బంది, సీఏలు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ప్రపంచ మృత్తికా దినోత్సవం

### రైతులు సెంద్రియ ఎరువులను వాడాలి

### ములుగు ఏ.డీ శ్రీపాల్, ఏ.ఓ కళ్యాణి

*వెంకటాపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
రైతులు సేంద్రియ ఎరువులను వినియోగించు అధిక దిగుబడులు



పొందాలని ములుగు సహాయం వ్యవసాయ సంచాలకులు కె. శ్రీపాల్ అన్నారు. ప్రపంచ మృత్తికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఓ కళ్యాణి ఆధ్వర్యంలో వెంకటాపూర్ రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట సాగు చేయడం వలన భూసారం పెరుగుతుందని, విచక్షణరహితంగా రసాయనిక ఎరువులు వాడవద్దని ఆయన సూచించారు. రైతులు రసాయనిక ఎరువుల జోలికి పోకుండా జీవన ఎరువుల వైపు మొగ్గు చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ మాడ్గుల రమేష్, గ్రామ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ దగ్గు సత్యనారాయణ రావు, మండల వ్యవసాయాధికారి ఎం. కళ్యాణి, ఏఈఓ ఎమ్డీ. ఫయాజ్ రైతులు పాల్గొన్నారు.

## ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయాలి

### లేదంటే కంటి వెలుగు ప్రోగ్రాం బహిష్కరిస్తాం

### ఆశ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిగౌడ్

*ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయకుంటే జనవరిలో జరిగే కంటి వెలుగు ప్రోగ్రాం ను రాష్ట్ర వ్యాప్తంగా బహిష్కరిస్తామని ఆశా వర్కర్ల



యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో రాయినిగూడెం ఆసుప్రతి ముందు సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలకు నెలకు ఫిక్స్‌డు వేతనం రూ. 15 వేలు అమలు చేయాలని తెలిపారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేస్తే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 16 నెలల ఇన్సెంటివ్ రాష్ట్ర ప్రభుత్వం వాడుకుందని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుంటే ఈ నెల 15, 16 వ తేదీలలో కలెక్టరేట్ ముందు వంటావార్పు నిద్ర కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు. జనవరి 18 నుండి రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంకు రూ. 300 లు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, మంజుల, కవిత, రమాదేవి, ప్రభ, వసంత, రాజ్యలక్ష్మీ, దేవి, నాగమణి, జానకి, సంధ్య, సుజాత, వాణి, మల్లిక, సరిత, మమత, స్వాతి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ఆప్తోమెట్రిస్ట్ మౌఖిక పరీక్ష ధృవ పత్రాల పరిశీలన

*ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ములుగు కార్యాలయంలో త్వరలో ప్రారంభించబోయే కంటి వెలుగుకు ప్రభుత్వం



ఆదేశం ప్రకారం, షెడ్యూల్ ప్రకారం 1వ తేదీన ఆప్తోమెట్రిస్ట్ నియామకం కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఈ పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 24 మంది దరఖాస్తు చేసుకున్నారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆప్టో మెట్రిస్టుల వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించి కమిటీ సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్ చేశారు. దీనిలో భాగంగా ప్రొవిజనల్ మెరిట్ లిస్టును ఆఫీస్ నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరిగింది. తదుపరి షెడ్యూల్ ప్రకారం అభ్యర్తుల నుండి అభ్యంతరాలను 6వ తేదీ మూడు గంటల వరకు తీసుకోబడును. 7వ తేదీన అభ్యర్థుల అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని, 9వ తేదీ వరకు జాయిన్ కావాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సెలక్షన్ కమిటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య, డిసిహెచ్‌ఎస్ డా. పి. జగదీశ్వర్, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డా విపిన్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాజన్న పాల్గొన్నారు.

## మొబైల్ టిఫిన్ సెంటర్ వాహనం అందజేత

*ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
ములుగు జిల్లా పెగడపల్లి గ్రామానికి చెందిన ల్యాదల చిన్న రవి లబ్ధిదారుడినిక మొబైల్ టిఫిన్ సెంటర్ వాహనం ఐటిడిఏ అంకిత్ చేతుల మీదుగా సోమవారం కలెక్టరేట్ ముందు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లీడ్ బ్యాంకు అధికారులు జిల్లాలో అందించిన బ్యాంకు రుణాల వివరాలను వివరించారు. ఈ వాహనం యూనిట్ ఖరీదు రూ. 7,83,000 లు కాగా సబ్సిడీ రూ. 4,69, 800 లు బ్యాంకు రుణం రూ. 3,13,200 లు. ఈ కార్యక్రమంలో ఈడీ ఎస్సీ కార్పోరేషన్ తుల రవి, ఎల్‌డిఎం బ్రాంచ్ మేనేజర్ రాజ్ కుమార్, ఎల్డీలో ఎండీ. అలీ ఫాషా, సిహెచ్. డిపిఎం వేణుగోపాల్ రెడ్డి, డీఆర్డీఏ శ్రీనివాస్, ఆయా బ్యాంక్ మేనేజర్‌లు, కంట్రోలర్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టు మిలిటెంట్ ఆరెస్టు

### మావోలకు సహరించవద్దు

### ఏఎస్పీ సుధీర్ ఆర్.కేకాన్

*ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
అసాంఘిక శక్తులైన మావోయిస్టులకు ప్రజల సహకరించవద్దని ములుగు ఏఎస్పీ సుధీర్ కేకాన్ అన్నారు. పీఎల్‌జీఏ వారోత్సవాల సందర్భంగా తాడ్వాయి పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 4 వ తేదీన మావోయిస్టు పెద్దపల్లి ఏరియా దళ కమాండర్ నాదనపు కొమురయ్య అలియాస్ బాలయ్య దళానికి మిలిటెంట్‌గా పనిచేసే కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతపల్లికి చెందిన కుంట గట్టయ్యను పోలీసులు కేసు నమోదు చేసుకొని అరెస్టు చేసి సోమవారం కోర్టు ముందు హాజరుపరిచారు. అతని వద్ద విప్లవ సాహిత్యం, మందు గుండ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



## ములుగు వార్త

## గిరిజన దర్బారులో పలు వినతులు సమర్పించిన గిరిజనులు

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 05 , ప్రభాతవార్త:*
ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ప్రజవాణి గిరిజన దర్బారు కార్యక్రమంలో గిరిజన ఆదివాసీలు పలు సమస్యలతో



కూడిన వినతిపత్రాలను ఏపీవో వసంతరావుకు అందజేశారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి గిఇరజన దర్బారులో వారి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. ఆదివాసీలు ప్రధాన సమస్య అయినటువంటి పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించాలని కోరారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల నుంచి పోడు కొట్టుకొని జీవనం కొనసాగిస్తున్నామని, మా భూములకు హక్కు పత్రాలు కల్పించి మాకు న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే మండల పరిధిలోని ఆకులవారి ఘన్‌పూర్‌కు చెందిన కోరం స్వప్న భర్త ప్రశాంత్ జీవనాధారం కోసం ప్రభుత్వ సామాజిక హాస్పత్రిలో క్యాంటిన్ పెట్టుకోవడానికి ఆస్పత్రికి సంబంధించిన అధికారుల నుంచి అనుమతి ఇప్పించి ఆదుకోవాలని ఆమె కోరడం జరిగింది. అలాగే ములుగు జిల్లాలోని మంగపేట, శనగకుంట గ్రామస్థులు బి. లక్ష్మీరాయణ, బి. నగేష్, కుంజ నర్సయ్యలు గ్రామంలో వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని సీసీ రోడ్లు నిర్మాణం మంజూరు చేయించాలని, కోరారు. పంట పొలాల క్రాఫ్ట్ కరాబైందని వాటికి మరమ్మతులు చేయించాలని వినతిపత్రంలో పేర్కొనడం జరిండి. ఏపీవో స్పందిస్తూ పైన తెలిపిన సమస్యలపై అధికారులతో మాట్లాడే తక్షణమే పరిష్కారం చేయాలని సూచించారు.

## రోడ్డుపనుల్లో దర్గాను కాపాడాలని ప్రజావాణిలో వినతి

*జనగామ కల్చరల్, డిసెంబరు5 ప్రభాతవార్త :*
జనగామ శివారు హైదరాబాద్ రోడ్డులో ఉన్నటువంటి హజరత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గా, మజీ స్థలం ఔటర్ రింగ్‌రోడ్డు విస్తీర్ణ పనులలో భాగంగా దర్గా తీసివేసే విధంగా మార్కింగ్ చేయబడింది. ఈవిషయంలో గతంలో కలెక్టర్‌కు దరఖాస్తు చేయగా ఇప్పటివరకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా సోమవారం జనగామ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు దర్గాను కాపాడాలని దరఖాస్తు చేశామని, ఈ దర్గాను రోడ్డుపనులలో భాగంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా న్యాయం చేయాలని దర్గాకు వచ్చే భక్తులు ముస్లిం యువజన నాయకులు కోరారు. కార్యక్రమంలో జనగామ జామియా మజీద్ అధ్యక్షులు మసి ఉర్ రహమాన్, జాకీర్‌పటేల్, ముస్లిం యువజన నాయకులు మహమ్మద్ యాకూబ్‌పాషా, ఇస్మాయిల్, గౌస్, దస్తగిరి పాషా పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన సీతక్క

*వెంకటాపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త :*
పెద్దాపూర్ గ్రామంలో మృతి చెందిన రత్నం కవిత, గాజుల మొగిలి, గట్టు ఆగయ్య కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం చేసి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, నాయకులు బండి శ్రీను, సర్పంచులు సుమన్ నాయక్, చేడ సారంగం తదితరులు పాల్గొన్నారు.త



# ములుగులో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

### రైతులపట్ల శాపంగా మారిన ధరణి పోర్టల్
### పోడు భూములకు పట్టాలిచ్చే వరకు పోరాటం
### ఏక కాలంలో రైతుల పంట రుణమాఫీ చేయాలి
### కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ధరణి పోర్టల్ రద్దు చేయాలని పోడు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమె మ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ గార్డెన్ నుండి ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ, ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ములుగు ఆర్డీవో కూతాటి రమాదేవికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాదని, ధరణి పోర్టల్ తెచ్చి రైతులను మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్నది ప్రభుత్వం కాదని, సిఎం ప్రజల ఆస్తుల వివరాలను ప్రైవేటు కంపెనీలకు దారాదత్తం చేశారని తెలిపారు. పోడు భూముల పట్టాలు ఇవ్వకుండా కమిటీలతో ప్రభుత ్వం కాలయాపన చేస్తోందని, అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలివ్వాలని, పోడు భూములకు పట్టాలిచ్చేంత వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని సీతక్క వివరించారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి రెడ్డి, టిపిసిసి కార్యదర్శి పైడాకుల అశోక్, టిపిసిసి సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, చల్లా నారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, చిటమట రఘు, జాలపు అనంత రెడ్డి, ఎండీ అప్సర్, వజ్జా సారయ్య, సుంకరబోయిన మొగిలి, వర్కింగ్ ప్రసిడెంట్లు బండి శ్రీనివాస్, ఆకుతోట చంద్రమౌళి, జడ్పీటీసీ నామా కరంచంద్ గాంధీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ నిరంతర నిఘా

### జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

**మహబూబాబాద్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:**



జిల్లాలో షీ టీమ్స్ నిరంతరం నిఘాతో మహిళలకు, బాలికలకు భరోసా అని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ పని విధానాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మహిళల భద్రతకు బాధ్యతగా పనిచేస్తూ ఫిర్యాదులను తీసుకోవాలని, ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన షీటీంలు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ రద్దీ ప్రాంతాలైన రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విద్యా సంస్థలు, ప్రధాన సెంటర్లలో షీ టీం పోలీసులు నిఘా పెట్టాలన్నారు. ఎవరికైనా ఎలాంటి ఇబ్బంది కలిగిన వెంటనే 100, 112తో పాటు 98443 68888 సంప్రదించాలన్నారు.

# ములుగులో వైజ్ఞానిక ప్రదర్శనకు సర్వం సిద్ధం

### ములుగు డీఈఓ జి. పాణిని

**ములుగు, డిసెంబర్ 5, ప్రభాతవార్త :**

జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ సిద్ధమైందని డీఈఓ జి. పాణిని తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుండి 9 వ తేదీ వరకు వైజ్ఞానిక గణిత శాస్త్ర, పర్యావరణ ప్రదర్శన, ఇన్స్పైర్ ఎగ్జిట్ ప్రాజెక్టు ల పోటీలు 2022 బండారుపల్లి మాడల్ పాఠశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. దీని కోసం 25 ఇన్స్పైర్ ప్రాజెక్టులతో పాటు ప్రతి పాఠశాలకు నుండి విధిగా రెండు ప్రాజెక్టులు తీసుకురావాలని జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని శాస్త్ర సాంకేతిక అంశాల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఏటా సైన్స్ఫెయిర్ నిర్ణయించడం జరుగుతుందని పాఠశాల దశ నుండే సైన్స్, గణితం సబ్జెక్టుల్లో పట్టు సాధించే దిశగా పిల్లలను తయారు చేయడంలో ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. మూడు రోజుల పాటు ఎగ్జిబిషన్ కోసం పలు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, సాంబయ్య, రమాదేవి, రాజు, డిసిఈబి కార్యదర్శి ఎన్నం విజయమ్మ, ఎంఈ ఓ సామల శ్రీనివాసులు, మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ట్రస్మా ములుగు జిల్లా అధ్యక్షులు పోశాల వీరమల్లు, ప్రధానకార్యదర్శి కందాల రమేష్, వివిధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఈ తరం బాగు కోసం... ఆ తరం బాటలు

### పూర్వ విద్యార్థులతో డిజిఎఎ ఆవిర్భావం
### విద్యాభివృద్ధి, సమాజ హితమే ధ్యేయం
### దామరవంచ గురుకులం వేదికగా ప్రయాణం

**గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ఇదొక వినూత్న ప్రయోగం... ఉన్నత విద్యావంతులుగా ఎదిగి పలు రంగాలలో స్థిర పడిన విద్యార్థుల మస్తిష్కం నుండి ఆవిష్కృతుమైన ఆలోచన.... సంఘటితంగా దానిని ఆచరణలోకి తెచ్చేందుకు ప్రయత్నం... తమ లాగా ఈ తరం విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా ప్రోత్సహి ంచే ందుకు, వారికి అన్ని విధాలుగా కౌన్సిలింగ్ ఇచ్చి సిద్ధ పరచేందుకు ఉద్యుక్తులయ్యారు... అయితే వీరంతా ఎవరంటే గూడూరు మండలంలోని దామరవంచ గ్రామంలో ఉన్న గిరిజన బాలుర గురుకుల విద్యాలయానికి చెందిన పూర్వ విద్యార్థులు... ఒకప్పుడు ఈ గురుకులంలో విద్యను అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదిగి వివిధ రంగాలలో స్థిరపడి ఆదర్శనీయమైన జీవితాలను కొనసాగిస్తున్నారు. అయితే మారుతున్న కాలంతో పాటు పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యాబోధనకు సంబంధించి కూడా విద్యా వ్యవస్థలో కూడా పెను మార్పులు సంభవిస్తున్నాయి. డిజిటల్ వ్యవస్థ కొత్త పుంతలు తొక్కుతున్న క్రమంలో విద్యార్థి లోకం కూడా అందుకు అనుగుణంగా మారవలసిన పరిస్థితి ఏర ్పడింది. ఇలాంటి సమయంలో మారుమూల ఏజెన్సీ ప్రాంతాల నుండి వచ్చి గురుకులాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యారు ్థలను ఈ మార్పుకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకతను ఈ పూర్వ విద్యార్థులు గుర్తించారు. బెరుకు తనం నుండి దూరం చేసి గురకుల విద్యకు వారిని సంసిద్ధులను చేయాల్సిన అవసరం ఉందని భావించారు. అయితే ఉద్యోగ రీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఉన్న ఈ పూర్వ విద్యార్థులు సోషల్ మీడియా వేదికగా ఒక్కటయ్యారు. సమష్టి నిర్ణయంతో ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టే ప్రయత్నం చేసారు. అయితే తమ ప్రయత్నాన్ని తాము చదువుకున్న గురుకులం నుండి ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకొరకు 'దామరవంచ గురుకుల అలుమినీ అసోసియేషన్' (డిజిఎఎ) అనే బ్యానర్‌ను వేదికగా ఏర్పాటు చేసుకున్నారు. అధికారికంగా ఈ అసోసియేషన్‌ను రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. పలువురితో కూడిన కార్యవర్గాని ్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ బ్యానర్ కింద అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో తమ సామాజిక ఉద్యమానికి తెర లేపేందుకు నిర్ణయించుకున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సమాజ హితమే లక్ష్యంగా ముందుకు సాగాలనుకున్నారు. తాము చదువుకున్న దామరవంచ గురుకుల విద్యాలయం నుండే తమ లొలి అడుగు ప్రారంభించేందుకు సంసిద్ధులయ్యారు. సైంటిస్టులుగా, ఇంజనీయర్లు, డాక్టర్లుగా, సాఫ్ట్‌వేర్ రంగ ప్రతినిధులుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని వివిధ శాఖల్లో ఉన్నతాధికారులుగా స్థిరపడ్డ దామరవంచ గురుకులం పూర్వ విద్యార్థులు ప్రస్తుతం ఈ గురుకులంలో పాఠశాల, కళాశాల విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను ఉన్నత లక్ష్యాలు సాధించే దిశగా సంసిద్ధులను చేసేందుకు నేరుగా కలిసి కౌన్సిలింగ్ ఇచ్చే ప్రక్రియను ఇప్పటికే అడపాదడపా నిర్వహిస్తున్నారు. డిజిఎఎగా ఏర్పడిన తర్వాత డిజిటల్ విధానంలో విద్యార్థులతో నిరంతరం టచ్‌లో ఉండే విధంగా ఏర్పాట్లు చేయబోతున్నారు. రెండు రోజుల క్రితమే అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకున్న పూర్వ విద్యార్థులు తమ భవిశ్యత్తు ప్రణాళికను రూపొందించుకున్నారు. తాము ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ తాము ఏ స్థాయి నుండి వచ్చామన్న విషయాన్ని మరవకుండా ఈ తరం విద్యార్థులను కూడా తమ లాగా తీర్చి దిద్దాలన్న మహోన్నత లక్ష్యంతో ముందుకొచ్చిన వీరి ఆశయ సాధనలో విజయం సాధించాలని కోరుకుందాం.



## విద్యాసంస్థలతో పాటు గ్రామాలకు కూడా సేవల విస్తరణ: డిజిఎఎ అధికార ప్రతినిధి మోహన్

దామరవంచ గురుకుల పూర్వ విద్యార్థులతో ఏర్పాటైన డిజిఎఎ లక్షా ్యలు, అందించబోయే సేవల గురించి ఆ సంస్థ అధికార ప్రతినిధిగా నియామకమైన మోహన్ వివరించారు. టెలికాం డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ రీజర్చ్ ఇంజనీయర్‌గా మోహన్ ముంబాయిలో పని చేస్తున్నాడు. దామరవంచ గురుకులం స్థాపించిన తొలి సంవత్సరాలలో ఇతను ఇక్కడ విద్యనభ్యసించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితమే తమకొచ్చిన ఆలోచనను ఆచరణ రూపంలోకి తెచ్చామన్నారు. వృత్తి, ఉద్యోగాల రీత్యా వివిధ రాష్ట్రాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను సమీకరించి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించి అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. గిరిజన విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులను ఉత్తములుగా ఎదిగేవిధంగా ప్రోత్సహించడమే తమ లక్ష్యమన్నారు. తొలుత తాము చదువుకున్న దామరవంచ గురుకులం నుండే తమ ప్రస్థానాన్ని ప్రారంభించి ఆ తర్వాత గ్రామాలకు కూడా విస్తరిస్తామన్నారు. ఉన్నత సామాజిక స్థితిలో ఉన్న తాము ఇప్పటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నదే తమ తాపత్రయమన్నారు. తమ డిజిఎఎ సంస్థను ప్రభుత్వశాఖ ద్వారా రిజిస్ట్రేషన్ (554/2022) చేయించినట్లు తెలిపారు. ఈ సంస్థలో 52 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొని ఎవరి భాధ్యతలు వారు తమ భుజస్కందాలపై వేసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ చైతన్యమే దేశ చైతన్యమవుతుందని, దానిని సాధించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు.



## ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన 15 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సంబందిత అధికారులు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండల కేంద్రంలోని బోయినబజార్‌కు చెందిన ముదిరాజ్‌సంఘ నాయకుడు బోయిన మల్లయ్య గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ మొత్తాన్ని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం దుర్గేష్ చేతుల మీదుగా సోమవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఉపసర్పంచ్ దేవేందర్, ముదిరాజ్‌సంఘ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య, టిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బొబ్బిలి మహేందర్ పాల్గొన్నారు.




# పేదలకు ఇంటి స్దలాలు ఇవ్వాలని తహసిల్దార్ కార్యాలమం ముట్టడి

**..భూ కబ్జా దారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలి**

**..డిప్యూటీ తహసిత్దార్ రోజా రాణికి మెమోరాండం అందజేత**

**..సిపిఐ రాష్ట్ర నాయకులు మాజి ఎమ్మేల్యే పోతరాజు సారయ్య**



**ధర్మసాగర్ ప్రభాతవార్త డిసెంబర్05:** మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో 898,1 సర్వేనంబర్ శివారు నందు ప్రభుత్వం భూమి 21.33 గుంటల భూమిని పేదలకు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర నాయకులు మాజి ఎమ్మేల్యే పోతరాజు సారయ్య అన్నారు. సోమవారం ధర్మసాగర్ సిపిఐ మండల కార్యదర్శి బట్టు మల్లయ్య ఆధ్వర్యంలో వందలాది లబిద్దిదారులు ధర్మసాగర్ ఎస్సి కాలని నుండి తహసిల్దార్ కార్యలయం వరకు ర్యాలీగా వెల్లి డిప్యూటి తహసిల్దార్ రోజా రాణికి మమోరాండం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు మూజి ఎమ్మేల్యే పోతరాజు సారయ్య మాట్లాడుతూ రాయల్ ఎస్టేట్ భూ కబ్జా దారులు ప్రభుత్వ భూములను అక్రమించు కుంటున్నారని. అట్టి భూమిని కాపాడి పేద ప్రజలకు ఇంటి స్దంలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దపెద్యాల గ్రామ శివారు 898.1 శివారులో 21 ఎకరము 33గుంటలు ప్రభుత్వ భూమి ఉందని గతంలో 20 10.11లలో నిరుపేదల ఇండ్ల స్దంలాల కోసం చదును చేయడం జరిగిందని టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్దలాలుడబుల్ బెడ్రూమ్స్ నిర్మాణం ప్రభుత్వమే పేదలకు ఇచ్చి అదుకుంటుందని హమి ఇవ్వడం జరిగిందని అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిలో నుండి దారి వేసిన ప్రభుత్వ అది కారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు 100గజాల జాగ కోసం రెవెన్యూ అధికారులు కేసులు పెట్టడం జరుగుతుందని ప్రభుత్వ భూమిని అక్రమించిన వారి పై చర్య తిసుకొని పేదలకు ఇళ్ల స్దలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. హన్మకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాటాడుతూ జిల్లా వ్యాప్తంగా పేదలకు ఇంటి స్దలం కోసం భూ పోరాటాలు చేయడం జరుగుతుందని పేదలు స్వచ్ఛందంగా వచ్చి భూ పోరాటంలో పాల్గొంటున్నారని వారికి అండగా సిపిఐ పార్టీ ఉటుందని అన్నారు. జిల్లాలో భూఫియా ప్రభుత్వ భూములను కబ్జా చేసి రియాల్ఎస్టేట్ పేరుతో అమ్మకాలు కొనసాగాస్తున్నారని ఇది తెలిసాన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పేదల ఇంటి స్దలం కోసం ప్రభుత్వ భూములు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా పాతి భూ పోరాటం కోనసాగించి పేదలకు ఇంటి స్దలాలు దక్కేంతవరకు పోరాటలు కోనసాగిస్తామని లేనియెడల ప్రజా అగ్రహనికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆధారి శ్రీనివాస్ ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు జక్కుల రాజ గౌడ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెల ఎల్లేష్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు శంకర్ రాస మల్ల దీన జిల్లా నాయకులు కొట్టే ప్రభాకర్ పెద్ద పేండ్యాల గ్రామ కార్యదర్శి గోకల రాజయ్య రాజారాపు రత్నం ఎనగందుల రాజు రాజారపు రాజు రాజారాపు దేవయ్య అంకుష్ రీల్ పూర్ణచందర్ వందలాంది గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన కార్మిక నాయకులు

**మామునూర్ డిసెంబర్ ప్రభాతవార్త05:** వరంగల్ పోలీస్ కమిషనర్ సిపి ఎ.వి రంగనాథ్ నూతనంగా వరంగల్ పోలీస్ భాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎసిపి తిరుమల్ లను సోమవారం రోజున బిఎన్ఆర్ కెఎస్ కార్మిక నామకులు మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించి



శాలువ తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భవన నిర్మాణ రంగంలో ఏదురౌతున్న సమస్యలను వివరించి నిర్మాణ రంగ కూలీలకు కొన్ని చోట్ల ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారనికి మీ సహయ సహకాలు అందివ్వాలని కోరారు. కార్మికులు తెలియజేసిన విషయాలపై స్పందిస్తూ తప్పకుండ చట్టప్రకారం సహయ సహకారలు పోలీస్ వ్యవస్ద నుండి అందుతాయని సిపి ఎవి రంగనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంకెళ్ల కుమారస్వామి రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సపంత్ వరంగల్ జిల్లాఅధ్యక్షులు చాలువేరు రాజేందర్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మూల వీరనర్సిహులు పాల్గొన్నారు.

## విధ్యతో పాటు వృత్తిలో నైపుణ్యం సాదించాలి

**..ఎన్.సి.సి విధ్యార్తులకు అవగాహన కార్యక్రమం**

**..వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్**

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్ 05**

విధ్యతో పాటు వృత్తిలో నైపుణ్యం సాదించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. సోమవారం లాల్బహదూర్ కళాశాలలోని 10(టి) బెటాలియన్ కు చెందిన 90మంది ఎన్.సి.సి విధ్యార్థులకు ట్రాఫిక్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా సిఐ మాట్లాడుతూ హెల్మెట్, నెంబర్ ప్లేట్. సరైన ధృవపత్రాలు లేకుండా నడప కూడదని అన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేయరాదని ఒకవేల నడిపి పట్టుబడితే సదరు తల్లి దండ్రులకు జరిమాన వేయాల్సి వస్తుందని అన్నారు. మద్యం సేవించి వామనాలు నడిపితే ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరిగినా జీవితాలు అంధాకారం అవుతాయని హెచ్చరించారు. మీరు కూడా మీ తల్లి దండ్రులు వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ సరైన ధృవ పత్రాలు ఉండేలా సలహా ఇవ్వాలని, చట్ట విరుద్ధమైన పనులు ఎలాంటివి చేసినా యువత మద్యం మత్తులో చెడు మార్గాన్ని అనుసరించ వద్దని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి ఆఫీసర్ సదానందం. ఎస్సై రావెల్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు ఉల్లంగన చట్టరీత్య నేరం



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసింబర్ 05:** ట్రాఫిక్ నియమాలు ఉల్లంగిస్తే చట్టపరంగా నేరమని ఖాజీపేట ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ కె. రామకృష్ణ అన్నారు. సోమవారం అదాలత్ జంక్షన్ లో ట్రాఫిక్ నయమాలపై పాఠశాల విద్యార్ధులతో విన్నూత అవాగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్దానికి చైతన్య స్కూల్ యజమాన్యం అధ్వర్యంలో భారిగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పిల్లలతో హెల్మెట్ ధరించనీ వాహనదారులకు పుష్పా గుచ్ఛం ఇచ్చి ట్రాఫిక్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చిన్న పిల్లల ఎట్టి పరిస్దితులో మైనర్ డ్రైవింగ్ చేయకేడదని మైనర్ డ్రైవింగ్ చేసి పోలీస్ వారికి పట్టుబడితే పేరెంట్స్కి జైలు శిక్ష పడుతుందని హెచ్చారించారు. పేరేంట్స్ డ్రైవింగ్ చేసే సమయంలో టూవీలర్స్ హెల్మెట్ పెట్టుకోవాలని ఫోర్ విలర్స్ సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. పై సూచనలను పిల్లలు వారి యెక్క పెరెంట్స్ తప్పకుండ పాటించే విధముగా చూడాలని తెలిపారు. అవగాహన సదస్సు నిర్వహించాడమైనది. ఈ ప్రోగ్రామ్ లో 300స్టూడెంట్స్ స్కూల్ యాజమన్యం ట్రాఫిక్ ఎస్సై ఆర్. రాజేందర్ ఆర్ ఎస్సై నాగరాజు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నడికూడలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు

**నడికూడ,ప్రభాతవార్త:**



నేటి నుండి నడికూడ మండల కేంద్రంలోని శ్రీ వీరాంజనేయ ఆలయంలో ఆలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడును. మండల కేంద్రానికి చెందిన గొడిశాల శ ంకరయ్య-సౌజ్ఞాదేవిల ఆద్వ ర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహి ంచబడుతున్నాయి. వారి త ల్లి దండ్రుల జ్ఞాపాకార్ధం ఆలయాన్ని వారి సొంత ఖర్చులతో పునర్మించారు. సంవత్స రం కాలంలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. ఆలయంలో గ్రామస్థుల సమక్షంలో నేటి నుంచి అనగా 9 వ తేది మంగళవారం నుండి 9 వ తేదీ శుక్రవారం వరకు ఆలయంలో పూజలు నిర్వహించి 9 వ తేదీనా శుక్రవారం రోజున ఆలయ ప్రతిష్ట జరు గును. నేటి నుండి 4 రోజులు జరిగే ఈ కార్యక్రమాలలో గ్రామస్థులందరూ పాల్గొనాలని గ్రామ సర్పంచ్ ఊర రవిందర్రావు మరియు ఆలయ కమిటి తెలిపారు.

# ప్రభుత్వ భూమిని కాపాడాలి



**..రెవెన్యూ అధికారులు అలసత్వాన్ని విడనాడాలి**

**..అఖిలపక్ష తీర్మానంలో రాజకీయ సామాజిక వేత్తలు**

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 05:** ఖిలావరంగల్ మండల తిమ్మాపూర్ భవేలి గ్రామ రెవెన్యూ సర్వేనంబర్ 241 చెరువు భూమిని కోందరు భూకబ్జాదారులు ఇబువలే డోజర్లతో చదును చేస్తూ ఆక్రమిస్తూన్నారని వారిని కఠినంగా శిక్షించాలని సోమవారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో తీర్మానిచారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట శాసన సభ్యులు అరూరి రమేశ్ ఆదేశాల మేరకు 43,44 డివిజన్ల పరిదిలోని టిఆర్ఎస్, బిజేపి, కాంగ్రెస్ తవితర పార్టీలతో అఖిలపక్ష కమిటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెస్తం చెరువు తిమ్మాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర విధ్యుత్ సబ్స్టేషన్కు గత ప్రభుత్వాలు కెటాయించిన ప్రభుత్వ స్థలం సర్వే నంబర్ 241లో ప్రభుత్వ భూమిలో ఒక ఎకరం కబ్జాకు గురి అయ్యిందని ఈ మద్యనే కొందరు భూకబ్జాదారులు ఆక్రమంచారని వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విలువైన ప్రభుత్వ భూమిని దొంగల పాలు కాకుండా కాపాడాలని అట్టి స్థలం కాపాడుకోదానికి డివిజన్ల పరిదిలోని ప్రజలు ఎకం కావాలని లేకుంటే రాన్ను రోజుల్లో ఆటస్థలానికి. పండగలకు,పబ్బాలకు చోటు ఉందదని అన్నారు. మండల రెవెన్యూ అధికారులు వెంటనే స్నందించి విచారణ జరిపి ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## త్రో బాల్లో గోల్డ్ మెడల్ సాధించిన గోపాల్పూర్ వాసి

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 05**



మండలం లోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన పెండ్యాల నితీష్ తమిళనాడులోని కోయంబత్తూరు లో వికలాంగుల కోటాలో జరిగిన అథ్లెటిక్స్ పోర్ట్ లో మొదటి స్దానంలో ఉండగా మండాలనికి చెందిన పెండ్యాల నితీష్ కు సీర్ట్తో పాటు గోల్డ్ మెడల్ ను సాధించాన్నట్లు వారు తులిపారు. ఈ సందర్బంగా నితీష్ మాట్లాడుతూ హన్మకొండలోని శార్వాన్ డిగ్రీ కాలెజ్ లో చదువుకున్న క్రమంలో అతిల్ టెక్స్ గేమ్స్ విభాగములో తమిళనాడు లో జరిగిన త్రో భాల్ లో మొదటి స్దాయిలో సాటదించిన్నట్లు ఆయన తెలిపారు. అరువాత ఇంటర్నేషనల్ లో బ్యాంకాక్ లేదా ధాయిలాండ్ లో జరిగే పోటిలో పాల్గొంటానాని ఈ సందర్బంగా అన్నారు. గ్రాయస్తులు నితీష్కుమార్ను హర్షం వ్యక్తం చేస్తూ మరెన్నో క్రిడా స్దాయిలో వెల్లాలని ఈ సందర్బంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం తోపాటు ఎస్ఎన్ ఎస్ఎంసి చైర్మన్ నిమ్మల మనోహర్ తో పాలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ప్రతీ కార్యకర్త అధిష్టానానికి కట్టుబడి పనిచేయాలి

***జఫర్‌గడ్, డిసెంబరు5 ప్రభాతవార్త :***

ప్రతీ కార్యకర్త అధిష్టానంకు కట్టుబడి పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీఈప రడపాక సుదర్శన్, టీఆర్‌ఎస్‌పార్టీ మండల



అధ్యక్షుడు జైపాల్‌రెడినడ, జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి ఐ, ఉప్పుగల్, షా పెల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే రాజయ్య ఆదేశానుసారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీఈప క్లస్టర్ ఇన్‌చార్జి రడపాక సుదర్శన్ మాట్లాడుతూ తమ్మడపల్లి ఐ గ్రామానికి ఇంటింటికి వ్యక్తి గతంగా అందిన ప్రభుత్వ పథకాల జాబితా గ్రామ బాధ్యుల వద్ద ఉండాలని, అవసరం అయితే కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయా లన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయంకోసం శ్రేణులంతా పనిచేసేలా అవగాహన కల్పించాలని తెలిపారు. త్వరలో ఎంపీటీసీల పరిధజలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిం చుకుంటామన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరవేయడం, ఒక్కో ఇంటికి ఈ ప్రభుత్వంలో జరిగిన లబ్ధిని వివరించడం పెండింగ్ అంశాలను, పనులను గుర్తించి వాటిని పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కడారి కనకయ్య, తెరాస పార్టీనాయకులు మహేందర్‌రెడ్డి, రాధిక, రడపాక రైమాన్, రడపాక రవి, రడపాక సునీల్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

## అమరవీరుల జ్యోతి యాత్ర ప్రారంభం

***దేవరుప్పుల, డిసెంబరు5 ప్రభాతవార్త :***

అఖిల భారత కిసాన్ సబ జాతీయ 35వ మహాసభల సంరద్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భూమికోసం భుకినతకోసం వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డికొమురయ్యస్ఫూర్తితో కడవెండి గ్రామం దొడ్డికొమురయ్య స్థూపం వద్దనుంచి కేరళ రాష్ట్రం త్రిశూర వరకు అమరవీరుల జ్యోతి యాత్ర ప్రారంభ బహిరంగ సభ కడవెండి గ్రామంలో పెద్దఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సభకు తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అధ్యక్షత జరగగా ముఖ్య అతిథిగా ఈసభను అఖిలభారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుల సారంపల్లి మల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ జాతయిూ సహాయ కార్యదర్శి పి.కృష్ణప్రసాద్, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, రాష్ట్రప్రధాన కార్యదర్శి తీగల సాగర్, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు జంగారెడ్డి, మాదినేని రమేష్, శెట్టి వెంకన్న, ఎండి.గఫూర్, బొంతు రంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి ద్వారానే ప్రజలకు సత్వర సేవలు

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

***ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :***

జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌లతో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖల సిబ్బంది వెంట వెంటనే వారికి సమాధానాలు పంపి పరిష్కారం దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజావాణీలో శాఖల వారిగా రెవెన్యూకు సంబంధించిన 50, డీపీవోకు ఐదు, వ్యవసాయశాఖకు సంబంధించి రెండు, పోలీస్‌శాఖకు సంబంధించిన మూడు, మెడికల్ రెండు, తదితర డిపార్ట్‌మెంట్లకు సంబంధించి మొత్తం 71దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయన శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధిక, డీఆర్‌డీవో జి.రాంరెడినడ, డీఎంహెచ్‌వో ఎ.మహేందర్, జడ్పీసీఈవో వసంత, అన్నిశాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



## రమేష్ జన్మదినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ

***జనగామటౌన్, డిసెంబరు5 ప్రభాతవార్త :***

జనగామ పట్టణంలోని సరస్వతి శిశుమందిరంలో జైన రమేష్ జన్మదినం సందర్భంగా సోమవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల సెక్రటరీ అయిన రమేష్ బాధ్యతగా పాఠశాలకు మైక్ సెట్‌ను, బ్లూటూత్ స్పీకర్ అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ పట్టణ భీష్మ పితామహులు, గురువర్యులు కాసం అంజయ్య హాజరయ్యారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ పిల్లలు ప్రార్థన సమయంలో వారిప్రార్థనలు, సమావేశాలలో ఉపయోగపడుతుందనే భావనతో 20వేల విలువైన బ్లూటూత్ స్పీకర్ టవర్‌ను అందచేసినట్లు తెలిపారు. అలాగే శీతాకాలం సందర్భంగా చలికి చాలామంది వృద్ధులు బాధపడుతున్న సందర్భంగా వారికి చలినుంచి కాపాడడానికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కళ్లెం, లింగాలఘణపురం, చిక్కులోనిగూడెం తదితర ప్రాంతాలలో వంద నాణ్యమైన దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, పజ్జూరి గోపయ్య, గాజే చంద్రశేఖర్‌రావు, సోమ రాజు, జైన సంధ్యారాణి, కృష్ణ, హరీష్‌రెడ్డి, తేరాల రవి పాల్గొన్నారు.



## అక్రమ పట్టా తొలగించాలని కలెక్టర్‌కు బాధిత రైతు ఫిర్యాదు

***రఘునాథపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త :***

మండలంలోని రామన్నగూడెం గ్రామానికిచెందిన ఎంపాల భాస్కర్‌రెడ్డి తండ్రిపేరు మీద ఉండాల్సిన సర్వేనంబర్ భూములలో ఇతరులకు చేసిన అక్రమ పట్టాను రద్దుచేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు ఫిర్యాదుచేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకానం తన తండ్రి సత్యపాల్ కోడూరు శివారులోని సర్వేనంబర్ 143లో 2-19ఎకరాల భూమి దరణిలో మిస్సింగ్ సర్వే నంబర్‌కై మీసేవలో నమోదు చేసుకోగా రిజెక్టు అయ్యిందని, అట్టి సర్వే నంబర్‌లో కేవలం 1-04ఎకరాలు మాత్రమే ఉందని తెలుపగా మరల మీసేవలో నమోదు చేసుకోగా అట్టి 1-04తన తండ్రిగారి పేర నమోదు చేశారు. అనంతరం అట్టి 143సర్వేనంబర్‌లో భూమిలేదని చెప్పిన రెవెన్యూ అధికారులు వారం రోజులు తిరిగేలోగా



అదే సర్వేనంబర్‌లో మేకల శ్రీనివాస్ అనే వ్యక్తికి 0-20గుంటల భూమిని ఎలా పట్టా చేశారని ఆయన కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు అక్రమ పట్టా చేసుకున్న వ్యక్తి తమ భూమి పైకి వస్తే మేమేం చేయాలని వారు ప్రశ్నిస్తు న్నారు. ఇపపటికైనా రెవె న్యూ ఉన్న తాధికారులు దీనిపై తగిన విచారణ జరిపి బాధ్యులైన వారిపట్ల తగిన చర్య లు తీసుకుని అక్రమ పట్టా రద్దు చేయాలని జన గామ జిల్లా కలెక్టర్ శివలింగ య్యకు, తహసీల్దార్ అన్వర్‌కు విన్న వించినట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు.

## ప్రపంచ మృత్తిక దినోత్సవం

***లింగాలఘణపురం, డిసెంబరు5 ప్రభాతవార్త :***

ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా బండ్లగూడెం, కుందారం, సిరిపురం, వనపర్తి రైతువేదికలో రైతులకు అవగాహన కార్యక్రమాలను ఏఈవోలు ఏర్పాటు చేశారు. ఇందులో భృాగంగా ఎంపీపీ చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి బండ్లగూడెంలోని రైతువేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా భూమిని కాపాడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉద్యానశాఖ అధికారిణి లత మాట్లాడుతూ రైతులు ఆయిల్‌ఫామ్ పంటను వేసి అధికలాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో స్పందన, సర్పంచ్ విజయ పాల్గొన్నారు. వేర్వేరుగా జరిగిన రైతువేదికలలో ఏఈవో అపూర్వ, శ్రీనివాస్, సౌజన్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

**-పాలకుర్తిలో ఘనంగా ప్రపంచ మృత్తిక దినోత్సవం..:**

**పాలకుర్తి..:**

ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు రైతువేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రసాయ ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయడం ద్వారా భూమిని కాపాడుకోవాలని రైతులు ఆయిల్‌ఫామ్ పంటను వేసి అధిక లాభాలు పొందాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖఅధికారులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు యాకాంతరావు, పద్మప్రకాష్, కుమారస్వామి, నిర్మల, రజిత, జిల్లారైతుబంధు కమిటీ సభ్యుడు జరుపుల బాలునాయక్, ఎంపీటీసీలు రైతు కోఆర్డినేటర్‌లు, రైతులు పాల్గొన్నారు.






## భూసారం పెంచేందుకు నేలలో సేంద్రీయ పదార్థం పెంచాలి

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

*మహాముత్తారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



భూసారం పెంచేందుకు రైతులు అందరూ ఇప్పటి నుండే నేలలో సేంద్రీయ పదార్థం పెంచాలని మహాముత్తారం మండల వ్యవసాయాధికారి కె.సతీష్ అన్నారు. ప్రపంచ మృతిక దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని బోర్లగూడెం రైతువేదికలో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..భూసారం పెంచేందుకు గాను పశువుల ఎరువులు, పచ్చి రొట్ట ఎరువులు, కంపోస్ట్ ఎరువులు, పప్పు ధాన్యాలతో పంట మార్పిడి, వానపాముల ఎరువులు, జీవన ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. ప్రతి సంవత్సరం మట్టి నమూనాల పరీక్ష చేయించుకోవాలని, మట్టి పరీక్షల ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులు తీసే విధానం గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు వాడకపోతే రాబోయే రోజుల్లో నేలలు, ఇసుక నేలలుగా మారే అవకాశం ఉందని వివరించారు. సర్పంచ్ గంట వనజ, ఏఈఓ అస్మ, రైతుబంధు సమితి కన్వీనర్ టాకూర్ రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని మంత్రికి శ్రీధర్‌బాబు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం సబ్ డివిజన్ మండలాలైన కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లో ఎఫ్‌డిఆర్(వరదల వల్ల దెబ్బతిన్న) బ్రిడ్జీలు, రోడ్డు, పీరియోడికల్ రెన్యూవల్ రోడ్ల పనులకు నిధులు మంజూరు చేయలని ఆర్‌అండ్‌బి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం మెయిల్ ద్వారా ప్రతిపాదనలు పంపి వెంటనే మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గంలో చాలా చోట్ల భారీ వరదల వల్ల రోడ్డు, అధిక లోడ్‌తో వచ్చే భారీ లారీ వాహనాల వల్ల చాలా వరకు గుంతలుగా మారి ఉన్నందున ప్రభుత్వం వెంటనే నియోజకవర్గంలోని అన్ని ఎఫ్‌డిఆర్(వరదల వల్ల దెబ్బతిన్న రొడ్లు) బ్రిడ్జీలు, పీరియోడికల్ రోడ్ల రెన్యూవల్‌కు నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

## నేలల ఆరోగ్యంపై రైతులకు అవగాహన

*పలిమెల, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్వాయిపేట క్లస్టర్ పరిధిలోని రైతులకు నేల ఆరోగ్యం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఓ పృథ్వీరాజ్ నేలల ప్రాముఖ్యత, నేల కాలుష్యం, జీవన ఎరువులైన రైజోబియం, పియస్‌బిల వాడకం మరియు వాటి ప్రాముఖ్యత, పచ్చిరొట్ట ఎరువులును సాగు చేసే విధానం, లాభాలు, మట్టి నమునాలు సేకరించే విధానం, మట్టి పరీక్షల ఆవశ్యకత, భూసార పరీక్షా ఫలితాల విశ్లేషణ, జీవ రసాయానాల ద్వారా పురుగులు, తెగుళ్ల నివారణ ట్రైకోడర్మా(వరిలో) కాల్చడం వల్ల కలిగే నష్టాలు, విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల కలిగే ఫలితాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కురుసం బుచ్చక్క, సర్పంచ్ జవ్వాజి పుష్పలత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎస్‌హెచ్‌జీలో జరిగిన అవకతవకలను పరిష్కరించాలి

**-సీఏను తొలగించి నూతన సీఏను నియమించాలి**

**-ఏపిఎంకు వినతినందించిన శ్రీరామ ఎస్‌హెచ్‌జి సభ్యులు**

*కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని దామెరకుంటలో గల శ్రీరామ ఎస్‌హెచ్‌జి మహిళ గ్రూపులో జరిగిన అవకతవకల గురించి సోమవారం కాటారం ఐకెపి ఏపియంకు వినతి పత్రాన్ని అందించినట్లు దామెరకుంట శ్రీరామ ఎస్‌హెచ్‌జీ సభ్యులు తెలిపారు. శ్రీరామ ఎస్‌హెచ్‌జిని ఆరు మాసాల క్రితం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి డబ్బులు వాయిదా రూపకంగా 10మంది గ్రూపు



సభ్యులు నెలకు రూ.1500ల చొప్పున కట్టడానికి నిర్ణయించినట్లు తెలిపారు. జూలై మాసంలో కట్టవలసిన డబ్బులు పది మంది సభ్యులకు గాను రూ.15వేలను గ్రూపు సభ్యులు సిఏ శంకరవర్ణకు ఇచ్చినట్లు వినతిపత్రంలో ఆరోపించారు. కాగా అట్టి డబ్బులను సిఏ శంకరవర్ణ బ్యాంకులో చెల్లించకుండా తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు వినతి పత్రంలో ఆరోపించారు. కాగా ఈవిషయమై గ్రూపే సభ్యులు బ్యాంకుకు వెళ్లి ఖాతా యొక్క స్టేట్‌మెంట్ తీసుకోవడంతో బ్యాంకువారు జూలై మాసంకు సంబంధించిన డబ్బులు కట్టలేదని తెలిపినట్లు చెప్పారని అన్నారు. దీంతో సదరు సిఏను అడుగడంతో దురుసుగా మాట్లాడినట్లు ఆరోపించారు. కావున ఇట్టి విషయంపై కాటారం ఏకేపి ఏపియంకు వినతి పత్రాన్ని అందించి సదరు సిఏను విధుల నుండి తొలగించి నిరుద్యోగులైన వేరే వారిని సిఏగా నియమించి శ్రీరామ ఎస్‌హెచ్‌జి గ్రూపుకు తగు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలుగా జాడీ మహేశ్వరి

*కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలుగా కాటారం ఎంపిటీసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్‌ను నియమితులైనట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, టిపిసి సభ్యులు, ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాటారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలును నియమించినట్లు వారు ప్రకటించారు. తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ కమిటీల నిర్మాణంలో భాగంగా కమిటీని నియమించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తూ, కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వ, ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజల్లోకి తీసుకెలుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలపై వ్యతిరేఖంగా పోరాటం చేస్తూ మహిళా కాంగ్రెస్ పార్టీ కమిటీలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. టిపిసిసి, డిసిసి కార్యక్రమాలలో పాలొనంటూ ప్రతి కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా కమిటీలను నియమిస్తూ అంకితభావంతో పని చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ క్రమశిక్షణ కార్యకర్తగా పని చేస్తూ ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి**

*కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ ఛైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో, చింతకాని గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు దళారులను నమ్మి ధాన్యం విక్రయించి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించి లబ్దిపొందాలని సూచించారు. ఈకార్యక్రమాలల్లో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, ఎంపిటీసీ తోట జనార్ధన్, సింగిల్ విండో డైరెక్టర్‌లు జక్కుల అజయ్ కుమార్, మారపాక రాజేశ్వరి, రైతులు దబ్బెట రాజేష్, కొసరి భాస్కర్, పసుల శంకర్, మందల లక్ష్మారెడ్డి, రాకేష్, ప్రశాంత్, సిఈఓ ఎడ్ల సతీష్, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేలల ప్రాముఖ్యతపై అవగాహన

*మహదేవపూర్, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలకేంద్రంలో ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవాన్ని పురస్కరించుకొని మహదేవపూర్ క్లస్టర్ పరిధిలోని రైతులకు నేలల ఆరోగ్యం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణీ ముల్కల ప్రభావతి మాట్లాడుతూ..నేలల ప్రాముఖ్యత, నేల కాలుష్యం, జీవన ఎరువులైన రైజోబియం, పియస్‌బిల వాడకం మరియు వాటి ప్రాముఖ్యత పచ్చి రొట్ట ఎరువులను సాగు చేసే విధానం, మట్టి పరీక్షల ఆవశ్యకత, భూసార పరీక్షా ఫలితాల విశ్లేషణ, జీవ రసాయనాల ద్వారా పురుగులు, తెగుళ్ల నివారణ ట్రైకోడర్మా విరిడి, సుడోమొనస్ వాడకం, ఉపయోగాలు, కొయ్యకాళ్ల(వరిలో) కాల్చడం వల్ల కలిగే నష్టాలు, విచక్షణ రహితంగా ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, జెడ్పీటీసీ జి.అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, ఏఈఓ సిహెచ్ ధర్మేందర్, రైతుబంధు సమన్వయ సమితి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ రద్దు చేసేంత వరకు పోరాటం

**భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

తప్పుల తడకగా మారిన ధరణి పోర్టల్‌ను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త కలెక్టరేట్ కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమంను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమంను చేపట్టగా డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డితో కలసి పాల్గోన్న గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. తెలంగాణలో అటవీ హక్కుల చట్టంను అమలు చేసి, పోడు భూములకు పటా



టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన ధరణి పోర్టల్‌లో లోపాలు ఉన్నందున రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ఎన్నికల సమయంలో సీఎం కేసిఆర్ రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ప్రకటించి అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో ఓ వైపు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుండగా వారి గురించి ఏనాడు ఆలోచించని సీఎం కేసిఆర్ ఇతర రాష్ట్రాల్లో మరణించిన రైతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రకృతి వైపరిత్యాల మూలంగా రైతులు నష్టపోతుండగా సీఎం కేసిఆర్ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిరసన దీక్ష అనంతరం అడిషినల్ కలెక్టర్ దివాకరకు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మదు, రాష్ట్ర, జిల్లా నాయకులు మార్క విజయ్, దబ్బెట రమేష్, గుమ్మడి శ్రీదేవి, సుంకరి రామచంద్రయ్య, దాట్ల శ్రీనివాస్, ఉడుత సరోజన రాయమల్లు, జంపయ్య, అంబాల శ్రీనివాస్, తోట సంతోష్, రమేష్, సమ్మయ్య, శారద, కావటి రజితరవి, అశోక్, సమ్మయ్య, బండ శ్రీకాంత్, నగునూరి రజనీకాంత్, బట్టు కర్ణాకర్, రంజిత్ తదితరులు పాల్గోన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్లు పెంచాలి




**భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్లు పెంచాలని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం సివిల్ సప్లై అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి సివిల్ సప్లై హమాలి కార్మికులకు రేట్లు పెంచాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు పిలుపు ఇవ్వటం జరిగిందని వెల్లడించారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం రెండు ఏళ్లకోసారి హమాలి రేట్లు పెంచాల్సి ఉండగా ఈ ఏడాది జనవరి నుండి రేట్లు పెంచలేదన్నారు. రేట్లు పెంచనందున సమ్మె నోటీసు ఇవ్వటం జరిగిందని, సంబందిత ప్రజా పంపిణీ వ్యవస్థకు రేషన్‌కార్డు దారులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే అగ్రిమెంట్ ప్రకారం రేట్లు పెంచాలన్నారు. లేని పక్షంలో ఈనెల 15 నుండి సమ్మె చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, కుమార్, మదు, శ్రీను, కుమార్, స్వామి తదితరులు పాల్గోన్నారు.

## ఆడపిల్లలపై వివక్ష వద్దు



**భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

సమాజంలో ఆడపిల్లలపై వివక్ష తగదని మారుతున్న సమాజంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. జాతీయ లింగ సమానత్వ అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళా భద్రత విభాగం తెలంగాణ పోలీస్ శాఖ ఆద్వర్యంలో ఈనెల 23 వరకు లింగ సమానత్వ అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులుతో కలసి ఎస్పీ సురేందర్‌రెడ్డి పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని పోలీసులు మానవ అక్రమ రవాణా విభాగం, షీటీం పోలీసులు, జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో లింగ సమా నత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మానవ అక్రమ రవాణా అరికట్టడం, ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు ఎలా పోలీసులను ఆశ్రయించాలనే విషయంలో అవగాహన పెంచాలన్నారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో షీటీం ఇన్స్‌పెక్టర్ అజయ్, బాల పరిరక్షణ అధికారి హరిక్రిష్ణ, ఎల్‌పిఓ మొయినోద్దిన్, షీటీం సభ్యులు దేవేంద్ర, రసమయి, నరేందర్, ఇర్ఫాన్ పాల్గోన్నారు.

## ఆశా వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్‌ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటియు అనుబంద తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బందు సాయిలు, చెన్నూరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెటు కొండ లక్ష్మి డిమాండ్ చేశారు. సీఐటియు ఆద్వర్యంలో భూపాలపల్లి పట్టణంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాటా్లడుతూ పెండింగ్‌లో ఉన్న కంటివెలుగు, లెప్రసీ, టీబీ డబ్బులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పధకాలను ప్రజల వద్దకు తీసకువెళుతున్న ఆశా వర్కర్‌ల డిమాండ్లను సాను కూలంగా స్పందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు సరిత, వసంత, మంగ, వినోద, దుర్గ, నాగలత, దీప, శారద తదితరులు పాల్గోన్నారు.

## శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పౌష్టికాహారం పంపిణీ



**భూపాలపల్లి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు సోమవారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి పాలు, గుడ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. జిఎంఆర్‌ఎం ఆద్వర్యంలో గత నెల రోజులుగా శిక్షణ పొందుతున్న వారికి పరుగు పందెం నిర్వహించి బహుమతులను అందజేశారు. అదే విధంగా మిస్టర్ తెలంగాణ గోల్డ్ మెడల్ సాధించిన సుంకరి శ్రీనివాసరెడ్డికి రూ. 20016లను ప్రోత్సాహంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బిఆర్ఎస్ నాయకులు సెగ్గెం సిద్ధూ, బిబిచారి, పిల్లలమర్రి నారాయణ, ముంజాల రవీందర్, సిరుప అనిల్ తదితరులు పాల్గోన్నారు. అనంతరం క్రీడాకారులతో కలసి స్టేడియంలో వ్యాయామం చేశారు.

## కేవైసియస్ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా అమృత అశోక్



**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన అమృత అశోక్ కురుమ ఎన్నికయ్యారు. సమితి రాష్ట్ర అద్యక్షుడు కొండే శ్రీకాంత్ గారి ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నియామకం జరిగిందని వెల్లడించారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించినందున రాష్ట్ర కమిటి భాద్యులు కొండే శ్రీకాంత్, కుండే వెంకటేష్, గొరిగే నర్సింహా, ఎమ్మా మహేందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గనుల వద్ద మౌనం పాటించిన కార్మికులు



**కోల్‌బెల్ట్, డిసెంబర్ 03, ప్రభాతవార్త**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి అకాల మరణం చెందగా ఆయన మృతికి సంతాప సూచకంగా భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓసీపీ 02 వద్ద బాగోతుల కుమారస్వామి, కుసుమ సుధాకర్, వైకుంఠం, బాస్కరాచారి, రమేష్, సారయ్య, రాయిశెట్టి సమ్మయ్య, శ్రీనివాస్, రాజ్‌కుమార్, రామస్వామి, శ్రీపతి ప్రభాకర్, గుగులోత్ ప్రేంసింగ్, కేటికే 6వ గనిలో జరిగిన కార్యక్రమంలో రత్నం సమ్మిరెడ్డి, గడప చక్రపాణి, మాజీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, ఫిట్ సెక్రటరి బాషనపల్లి కుమారస్వామి, కేటికే 5వ గని ఆవరణలో ఫిట్ సెక్రటరి గాజె సాంబయ్య, కేటికే 1లో కొచ్చెర్ల రవికుమార్, బత్తుల హరినాధ్,. మెత్కుపల్లి సమ్మిరెడ్డి, రవికిరణ్ తదితరులు పాల్గోన్నారు. అదే విధంగా జీఎం కార్యాలయం ఆవరణలో జరిగిన సంతాప కార్యక్రమంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు రత్నం సమ్మిరెడ్డి, బడితెల సమ్మయ్య, సదానందం, ఏఐటియుసి కేంద్ర కమిటీ నాయకులు కొరిమి రాజ్‌కుమార్ పాల్గోన్నారు.



# యువత గ్రామాలకు కథానాయకులుగా ఉండాలి

## - ఆర్టీఐ కమీషనర్ డా॥ శంకర్ నాయక్

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

సమాజంలో యువత గ్రామాలకు కథానాయకులుగా ఉండాలని, ప్రపంచ పోటీ యుగంలో యువత నిత్యం విద్యార్థులుగా చదువుకోవాలని, విద్యార్థి దశ నుండి ఉన్నతమైన లక్ష్యం పెట్టుకోవాలని, సమాచార హక్కు చట్ట కమీషనర్ డా॥ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా॥ వి. మమత అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రంగాలలో ఎదగొచ్చని, తనను ఉదాహరణగా విద్యార్థులు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే స్థాయిని అలవాటు చేసుకోవాలని, సమాచార హక్కును ఎలా వినియోగించుకోవాలో విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥ యుగంధర్, వేణుగోపాల్, రాజేందర్, నరహరి, సుజిత్ రెడ్డి, రాంరెడ్డి, మల్లేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు బి. వెంకటేశ్వర్లు, రత్నమాల, సుమలత, వీరు, కాశీ, ఉపేందర్, సంతోష్, రామన్న, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో ఇళ్లను తొలగించవద్దు

*మరిపెడ, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలో అభివృద్ధి పేరుతో బస్టాండు ఎదురుగా ఉన్న శ్రీరామ విలాస్ బజార్‌ను 40 ఫీట్ల రోడ్డను విస్తరణ పేరుతో ఇళ్లను తొలగించవద్దని వీధివాసులు గుగులోతు హమ్మి, రాంసింగ్, వీరాసింగ్, గోరెమియా, బూరా శ్రీనివాస్, వీరస్వామి, సురేష్‌లు కోరుతున్నారు. సోమ వారం వారు కాలనీలో మాట్లాడుతూ ఆర్థిక స్తోమత సరిగా లేక చాలిచాలనీ రెండు గదులలో జీవితాలు గడుపుతున్నామన్నారు. రెక్కాడితే గాని డొక్కా డని మా కుటుంబాలకు ఉన్న రెండు గదుల్లో ఒక గదిని తొలగిస్తే మేము ఎలా జీవించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికా రులు మానవీయ కోణంలో ఆలోచన చేసి రోడ్డు విస్తరణ పనులను నిలు పుదల చేయాలని కోరారు. ఇళ్లను తొల గించాల్సి వస్తే ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రకారంగా ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల కాలనీ వాసులందరమూ శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అమృత, లక్ష్మి, కనకలక్ష్మి, రమేష్, సంగీత, హుస్సేన్, యాకమ్మ, తనీర్, రంజాన్, సుజాత, వీరన్న, జహంగీర్, రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి నివారణకు కృషి చేయాలి

## - ప్రాథమిక కేంద్ర వైద్యారోగ్య అధికారి డా॥ రవి

*మరిపెడ, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

కుష్టు వ్యాధి నివారణకు ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కృషి చేయాలని ప్రాథమిక కేంద్ర వైద్యారోగ్య అధికారి డా॥ రవి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో పిహెచ్‌సిలో ఆశాడేను పురస్కరించుకొని ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు కుష్టువ్యాధి నిర్మూలనపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుష్టురోగ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 నుండి 22 వరకు ఆశాలు, ఏఎన్ఎంలు గ్రామగ్రామాన తిరిగి లెప్రసీ లక్షణాలున్న వారిని గుర్తించాలన్నారు. కుష్టువ్యాధి మైక్రో బ్యాక్టీరియం లిప్రే అనే బ్యాక్టీరియా వలన అతి సామాన్యమైన కుష్టు వ్యాధి అన్నారు. చర్మానికి, నరానికి కుష్టు వ్యాధి సోకుతుందన్నారు. చర్మంపై మచ్చలు ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉన్న వారిని గుర్తించి వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వ్యాధి 2 నుండి 5 సం॥లలోపు బహిర్గతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వనకర్ రెడ్డి, కోటేశ్వరి, సుదర్శన్, కృష్ణ, శోభారాణి, లక్ష్మి, పాల్గొన్నారు.



# సిబిఐ పేర్లతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

## - ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు. సోమ వారం మండలంలోని ముడుపుగల్ గ్రామ శివారులో టీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలోని టీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఈడీ, సిబిఐ సంస్థలతో భయభ్రాంతులకు గురిచేస్తుందని అందుకు కార్యకర్తలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా పార్టీ కోసం సైనికుల లాగా పనిచేయాలని కోరారు. అందరి కృషితో జిల్లాను సాధించుకోవడం జరిగిందని, ఇప్పటికే నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ప్రతి గ్రామ సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ప్రియాంక, సొసైటీ చైర్మన్ నాయిని రంజిత్, మండలాధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, యాస వెంకట్ రెడ్డి, నర్సింగ్ వెంకన్న, భరత్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.



# జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు

*మహబూబాబాద్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

ఈ నెల 9న గార్లలో జరిగే సిఐటియు 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు మండల సమావేశం కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి రాబోయే కాలంలో ఉద్యమాలు, పోరాటాల నిర్వహణ కోసం జిల్లా మహాసభలు గార్లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేయడం కోసం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి ందని తెలిపారు. హమాలీ భవనం, రవాణా రంగ కార్మి కులకు సంక్షేమ పథకాలు అమలు కోసం సిఐటియు పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నాయ కులు రాజ మౌళి, శ్రీనివాస్, మల్ల య్య, పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ప్రగతి భవన్ ముట్టడి విజయవంతం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై చిత్త శుద్ధి లేకుండా వాస్తుల పేరుతో




ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ అసెంబ్లీని నిర్మించడం సిగ్గుచేటని పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భట్లు అంజయ్య స్మారక భవనంలో విద్యారంగ విధానాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులను అరికట్టాలని, నిబంధనలు పాటించని కళాశాలలను రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ నెల 7న జరిగే ఛలో ప్రగతి భవన్ ముట్టడిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, రాకేష్, గణేష్, మహేందర్, ప్రదీప్, ప్రశాంత్, గణేష్, పాల్గొన్నారు.

# భూసార పరీక్షలతోనే రైతులకు అధిక దిగుబడి

## - వ్యవసాయ అభివృద్ధి అధికారి శోభన్ బాబు

*మరిపెడ, డిసెంబర్ 05, ప్రభాతవార్త:*

చిన్న సన్నకారు రైతులు భూసార పరీక్షలు చేయించుకొని పంటలు వేసినచో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అభివృద్ధి అధికారి



శోభన్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని వీరారం గ్రామ రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులకు వ్యవసాయ పంటలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. దీంతో రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయన్నారు. ప్రతి ఏట పంట మార్పిడి చేయాలన్నారు. అప్పుడే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్వేత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం రోడ్డు మరుమత్తులకు నిదులు

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు

*బయ్యారం డిసెంబరు5 ప్రభాతవార్త:*

ఎన్‌హెచ్930 జాతీయ రహదారి బయ్యారం మండలకేంద్రంనుండి నామాలపాడు వరకు ఉన్న రోడ్డు పూర్తిగా గంతల మయ్యంగా ఏర్పడి ఈగుంతల్లో వాహనాలు పడి 3గ్గురు మరణించిన విషయం విదితమే .సోమవారం జిల్లాకేంద్రంలో జరిగిన అబివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటి (దిశ) సమావేశంలో పాల్గోన్న ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ బయ్యారం నుండి నామాలపాడు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వాహన దారులు అనేక ఇబ్బందులు పడటమేగాక ఈగుంతల్లో వామనాలు పడి మృతి చెందిన సంఘటలను గుర్తు చేశారు .తాత్కాలిక మరమత్తులైనా చేపట్టాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో ఈతాత్కాలిక పనులు చేపట్టుతామని ఎమ్మెల్యేకు హామీఇచ్చాడు.అనేక సంవత్సరాలుగా గుంతలు పడిన రోడ్లను బాగుచెయ్యాలని కోరినా ఎవ్వ రూ స్పందించలేదని ఎమ్మెల్యే చొరవతో తాత్కాలిక మరమత్తులు చేపట్టడం పట్ల మండల ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉనికికి,జీవనాధారానికి మట్టి ములాధారం

**నెల్లికుదురు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



మనిసి ఉనికికి,జీవనాధారానికి మట్టి ములాధారమని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాధవినవీన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామ రైతు వేధికలో డిసెంబర్ 5 ప్రపంచ మృతిక దినోత్సవంను పురష్కరించుకుని వ్యవసాయశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి సందర్భంగా, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు,స్థానిక మండల వ్యవసాయ అధికారి నెలకూర్తి రవీందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ...... మానవాళికి అందే ఆహారంలో 95శాతం నేల అందిస్తుందన్నారు. 5శాతమే సముద్రాలు, నదులు మొదలైన వాటిని నుండి లభిస్తుందన్నారు. మితిమీరిన మానవ కార్యకలాపాల వలన పోనుపోను నేల ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. తత్ఫలితంగా మనం తీసుకునే ఆహారం భద్రత విషయంలో ప్రమాధంలో చేరుకోవడం జరుగుతు ందన్నారు. ఐఖ్యరాజ్య సమితీ అనుభంద ఆహార ,వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఓ) ప్రకారం ఆరోగ్యవంతమైన నేలలు స్థిరమైన వ్యవసాయ అభివృద్ధికి,ఆహార భద్రతకు కీలకం అన్నారు. అందుకే నేలను కాపాడుకునే లక్ష్యాలు నిర్దేశించుకున్ందుకుగాను ప్రతి యేట డిసెంబర్ 5న మృతిక దినోత్సవం జరుపుకుటామన్నారు. రైతులు విదిగా తమతమ వ్యవసాయ భూముల్లో భూసార పరీక్షలు చేయించుకుని తదనుగుణంగా ఎరువులు వాడుకుని ఆర్దికంగా బలపడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో....**

దంతాలపల్లి : ప్రపంచ మృత్తిక (నేలతల్లి) దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పెద్దముప్పారం గ్రామ రైతు వేదికలో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ ఈదూరు రామచంద్రయ్య మాట్లాడుతూ రైతులు భూసారం సంరక్షణ చర్యలతో పాటు సేంద్రీయ వ్యవసాయం, రసాయనిక ఎరువులు, మందులను తగ్గించాలని జీవన ఎరువుల ప్రాముఖ్యత, మట్టి పరీక్షలు ఆధారిత ఎరువుల వినియోగాన్ని తెలుసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సందీప్, పంచాయితీ కార్యదర్శి కొండ మధు, రైతు బంధు సమితి సభ్యులు గుర్రం యాకన్న, గడ్డం యాకూబ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## భవిష్యత్ తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మనదే

**బచ్చన్నపేట, డిసెంబరు5 ప్రభాతవార్త :**

నేల దినోత్సవం సందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలో రైతువేదికలో రైతులకు అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేలను కాపాడుకుని నేలసారం దెబ్బతినకుండా అధిక దిగుబడులు ఎలా సాధించాలనే అంశంపై మాట్లాడారు. భవిష్యత్ తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి, ఏవో, ఏఈవో, రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్లు బొమ్మన అంజయ్య, నర్సిరెడినడ, షబ్బీర్, నరేందర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.



## కోతకాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు5 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని నిర్మాలమాత చర్చిలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన కోతకాల పండుగ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే సోమిడి గ్రామానికి చెందిన సివిల్ సొసైటీ మెకానిజం మెంబర్ కుమ్మరి కృష్ణాకర్ విశిష్ఠ అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి యువతి యువకులకు క్రిస్టమస్ బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, జాతీయ మిజార్క్ కోఆర్డినేటర్ వెంకటస్వామి, ఎంపీటీసీలు, విచారణ గురువులు, సంఘపెద్దలు, రాజయ్య, రాజ్‌కుమార్, నాగయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

**జఫర్‌గడ్, డిసెంబరు5 ప్రభాతవార్త :**

మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికిచెందిన అనుమల సోమనర్సయ్య మరణించినందున ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సోమనర్సయ్య భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. అదేవిధంగా మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు సోమనర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించినవారిలో మార్కెట్ చైర్మన్ గుజారి రాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, ఎంపీటీసీ నీలమ్మ, గ్రామసర్పంచ్ అశోక్, సర్పంచ్ బల్లెపు వెంకట నరసింహారావు ఉన్నారు.






## స్టేట్ లెవల్ క్రీడలకు ఎంపికైన అక్షయ

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు5 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరుపున ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 32వ సబ్‌జూనియర్ కబడీనడ ఎంపికలో నమిలిగొండ గ్రామశివారున గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, కళాశాల నుంచి అక్షయ అనే విద్యార్థిని స్టేట్ లెవల్ కబడ్డీ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ రేణుక, బోధన సిబ్బంది విద్యార్థిని అక్షయని అభినందించారు. పట్టుదలతో శ్రమించి అక్షయ జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని వారు కోరారు.

## గుడాల భూమయ్యజ్ఞాపకార్థం నిత్యావసరసరుకుల పంపిణీ

**జనగామ టౌన్, డిసెంబరు5 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలోని కుర్మవాడకు చెందిన పరుష మల్లయ్య-లక్ష్మీ




దంపతుల కుమారుడు సాయి కుటుంబానికి నిత్యావసర సరుకులను గుడాల భూమయ్యజ్ఞాపకార్థం వారి కుమారుల సహకారంతో సోమవారం కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి అందచేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గంగిశెట్టి ప్రమోద్, కృష్ణజీవన్‌బజాజ్, బొగ్గరాపు శ్రీనివాస్, సోమరాజు, గుండా శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు కాసాల సంతోష్ కుమార్‌ను అభినందించారు.

## కాంగ్రెస్ అద్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్**

రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యరేక రైతు వ్యతిరేక విదానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు.పట్టణంలో ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం వరకు చేరి కార్యాలయం ముందు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.పోడు భూములకు పట్టాలుఇవ్వాలని,ధరణి పోర్టల్ బాదితులు, రుణమాఫీ జరగని రైతులకు,రైతు బీమా,రైతుబందు బాదితులు ఎదుర్కోంటున్న వివిద రకాల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు.టిఆర్ఎస్ ప్రభుత్వంలో అందరికి కష్టాలేనని ఈ ప్రభుత్వంకు ప్రజలు తగిన రీతిలో బుద్దిచెప్పాలని కోరారు.అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రమాజీమంత్రి బలరాం నాయక్ ,పిసిసి సభ్యులు వెన్నం శ్రీకాంత్‌రెడ్డి ,జిల్లామహిళా అద్యక్షురాలు రాధ,మాజీజడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు,మేకలవీరన్న,చుక్కల ఉదయ్‌చందర్, గుట్టయ్య, రమేష్, డోర్నకల్ నియోజక వర్గనాయకులు నెహ్రూనాయక్, రామచంద్రు నాయక్, కంబాల ముసలయ్యల,వెంట్రాంపురం సర్పంచ్ రామునాయక్ ,లాలునాయక్ జూలకంటి సీతారామిరెడ్డి లతోపాటు మండల నాయకలు మహిళలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# నేలలను సారవంతంగా ఉంచుకోవాలి

గూడూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త

సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయ సాగు చేయడం వల్ల నేలలను సారవంతంగా ఉంచుకోవచ్చని, రసాయన ఎరువుల వాడకాన్ని నియంత్రించాలని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎస్.మాలతి అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరులోని రైతువేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాలతి మాట్లాడుతూ పలు సూచనలు చేసారు. సే ంద్రీయ ఎరువుల వాడకం వల్ల నేలల జీవ వైవిద్యాని ్న కాపాడుకోవచ్చన్నారు. నేలలో తేమను పట్టి ఉంచే గుణం పెరుగుతుందని, ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచవచ్చని, మేలు చేసే సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగపడుతుందన్నారు. పచ్చి రొట్ట ఎరువుల వాడకం వల్ల నేల యొక్క భౌతిక, రసాయన, జీవ సంబంధ లక్షణాలను మెరుగు పరుస్తుందని, నేల లోపలికి నీరు ఇంకడానికి తోడ్పడి రసాయన ఎరువుల మోతాదును తగ్గించుకునేలా చేస్తుందన్నారు. జీవన ఎరువులు వాడితే భూసారం పెరగడమే కాకుండా మొక్కల ఎదుగుదలకు తోడ్పాటు లభిస్తుందన్నారు. ప్రధానంగా పంటల అవశేషాలను కాల్చివేయ కుండా నేలలోనే కలియదున్నాలని, దీనివల్ల నేలలో సే ంద్రీయ కర్బనం పెరిగి మేలు చేసే సూక్ష్మజీవుల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ఈ విశయాలను దృష్టిలో పెట్టుకొని మట్టి పరీక్షలకు అనుగుణంగా ఎరువులను వాడాలని, అధిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాంబాబు, టెక్నికల్ ఏడిఏ రాజనరేందర్, మండల వ్యవసాయాధికారి రాకేష్ పాల్గొన్నారు.



## ఏఐకెఎంఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

కొత్తగూడ డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 11న కురవి మండల కే ంద్రంలో నిర్వహిస్తున్న అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలనిఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి యాదగిరి యుగేందర్ ప్రజలకు పిలుపునిచ్చారు .పాలడుగు కృష్ణ స్మారక భవనంలో ఏఐకెఎంఎస్ ముఖ్యకార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలని పోరాటాల ద్వారానే ఎండగ ట్టాలని వారు అన్నారు.రైతులు ఎదురొ్కంటున్న సమస్యలని పరిష్కరి ంచడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని,రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ బహుళజాతి కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న ఎరువుల ధరలను పెంచడంలో ప్రభుత్వాలు ముందుకు పోతున్నాయి తప్పా రైతు శ్రేయస్సు కోసం పనిచేస్తు న్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఈ రోజు రైతులను పట్టినంచుకునే పాపాన పోలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టి సురేందర్,,ధారావత్ జామ్లా,బానోతు సుందర్,లక్ష్మిపురం సర్పంచ్ నన్న నరేష్,గట్టి సతీష్,పసునూరి రాజమల్లు,పిన్నింటి నారాయణరెడ్డి,పోతుగంటి వెంకన్న,బానోతు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అయ్యప్ప మహా సంకీర్తన

కొత్తగూడ డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో అయ్యప్ప మహా పడిపూజ నగర సంకీర్తన ఉత్స వాలు అంగరంగ వైభవంగా,కన్నులపండుగగా జరిగాయి.కొత్తగూడ ,రాంపూర్, గంజేడు సర్పంచులు మల్లెల రణధీర్,ఈసం స్వామి,అజ్మీరా రజితరమేష్ నాయక్‌లు పడి పూజలో పాల్గొని స్వామి సేవలో నిమగ్నమైయ్యారు.భక్తులు పెద్దసంఖ్యలో చేరుకొని అయ్యప్ప భజనలు,అభిషేకాలు చేశారు.కళ్యాణ రాముడు భజనబృందం భక్తి గీతాలు ఆలపిస్తూ సందడి చేశారు.నర్స ంపేట శ్రీదర్మశాస్త్ర దేవాలయ గురుస్వామి శ్రీదేవిష్ మిశ్రా కరములచే మహా పడిపూజనుఅంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు మల్లెల రణధీర్ అన్నదాతగా అన్నదానం నిర్వహించారు. అయ్యప్ప పంచలోహ విగ్రహాదాత రాంపూర్ సర్పంచ్ ఈసం స్వామి అందజేశారు.ఈపూజకు గూడూరు సీఐ యాసిన్,గంగారం ఎస్సై ఉపేందర్,కొత్తగూడ ఇంచార్జి ఎస్సై దిలీప్‌లు పాల్గొన్నారు అయ్యప్ప పాటతో నాట్యం చేసిన సైప సురేష్ పుత్రిక నాట్యం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు మర్రి యాదగిరి, సంజీవ,రాజన్‌బాబు,యాదగిరి గోవర్ధన్, వాసం వీరస్వామి,బంగారి నాగేశ్వర్‌రావు,సుదర్శన్ ,జితేందర్, రాజన్న పాల్గొన్నారు.



# జెసి పోరాట ఫలితమే ఇనుగుర్తి మండలం

కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఎనిమిదేళ్ల పాటు కొనసాగిన జెసి పోరాట ఫలితంగానే ఇనుగుర్తి మండలంగా ఏర్పాటైందని టిపిసిసి సభ్యుడు దస్రునాయక్, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డిలు అన్నారు. ఇనుగుర్తిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మండల కేంద్రంలో నూతనంగా తహసిల్ కార్యాలయాన్ని ప్రారంభించే ముందు భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను గుర్తు చేసుకోకపోవడం, కనీసం ఆయన విగ్రహానికి పూలమాలలు వేయకపోవడం విచారకరమన్నారు. మండల సాధన కొరకు పోరాడిన వారందరికీ తెలియజేసి ప్రారంభోత్స వం చేస్తే బాగుండేదని, ఇప్పటికైనా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులను సమన్వయ పరిచి అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల అధ్యక్షుడు బైరు అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ అల్లం నాగేశ్వర్‌రావు, ఎంపిటిసి రజనీకుమార్, ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు బాబారావు, ఇస్లావత్ చందు, సతీష్, జెసి చైర్మన్ చిన్నాల కట్టయ్య, సిపిఎం, బిజెపి నాయకులు కావటి నర్స య్య, కాల్సాని ప్రభాకర్, వెంకన్న, మహేందర్, రాజేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఎమ్మార్సీ నూతన భవనం ప్రారంభం

గంగారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

గంగారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల విద్యా



వనరుల కేంద్రం భవన సముదాయాన్ని ఎమ్పీఓ దబ్బకట్ల శ్రీదేవి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్పీఓ మాట్లాడుతూ ఎమ్మార్సీ నిర్వహణకు నూతన భవనం అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షుడు ముడిగ రాంచందర్, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి, ఆదివాసీ ఉదో ్యగుల సంఘం మండలశాఖ అధ్యక్షుడు లక్ష్మినర్సు, ఉపాధ్యాయులు ఆనందరావు, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ నాయకులు వెంకటరత్నం, ఎమ్మార్సీ సిబ్బంది విద్యాసాగర్, సరిత, గిరిబాబు, ఉపేందర్, వెంకన్న, అశోక్, జమున, శ్రీను పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి

### -ఆర్డీవో కృష్ణవేణి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు5 ప్రభాతవార్త :

స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల చర్చి ఫాస్టర్లతో క్రిస్టమస్ వేడుకలకు సంబంధించి గిఫ్ట్‌ప్యాకెట్ల



పంపిణీ విషయంలో ఆర్డీవో కృష్ణవేణి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రిస్టమస్ సెలబ్రేషన్స్ ఆర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. గిఫ్ట్‌ప్యాకెట్ల పంపిణీలో నిరుపేదలు, వికలాంగులు ఉన్నకుటుంబాలకు మొదటి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. క్రిస్టమస్ గిఫ్ట్‌ప్యాకెట్ల పంపిణీ విషయంలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, నియోజకవర్గం ఫాస్టర్ల ప్రెసిడెంట్ టి.జోసఫ్, జనరల్ సెక్రటరీ ఎం.బాలస్వామి, అన్నిమండలాల ఫాస్టర్ల ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

### -తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు5 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పాముసూరు, సముద్రాల గ్రామాలలో డబుల్‌బెడ్ ఇళ్లకొరకు దరకాస్తుల స్వీకరణ జరుగుతుందని స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ సోమవారం తెలిపారు. ఈ దరఖాస్తులు ఈనెల 5నుంచి 12వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. పాముసూరులో 40ఇల్లు, సముద్రాలలో40ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, కావున పైన తెలిపిన తేదీలలో తహసీల్దార్‌కు దరఖాస్తు రాసి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందికి అందచేయాలని తెలిపారు.

# ప్రభుత్వ అభివృద్ధి పథకాల ప్రగతి వేగవంతం చేయాలి

## దిశ సమీక్ష సమావేశంలో ఎంపీ, చైర్మన్ మాలోత్ కవిత



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాల అమలును వేగవంతం చేయాలని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ మాలోత్ కవిత అన్నారు. సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పత్తిపాక ప్రాంతంలో ఉన్న ఐఎంఏ హాలులో జిల్లా గ్రామీణ సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జిల్లా కలెక్టర్ కె. శశాంక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఇతర సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య పనితీరు, రహదారుల ప్రగతి, స్వచ్ఛ భారత్ అమలు, మహాత్మాగాంధీ జాతీయ, గ్రామీణ ఉపాధి హామీ పథకం, అధికార లక్ష్యాలు, ఆసరా ఫించన్ల అమలు, విద్యుత్ ఇతర అభివృద్ధి పనులపై సమగ్రంగా సమీక్షించారు. అనంతరం చైర్మన్ కవిత మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ పనితీరు మెరుగుపడిందని, వైద్యులతో పాటు సిబ్బంది అందుబాటులో ఉండాలని, పల్లెలో, దావఖానాలతో వైద్యం ప్రజలకు అందుతుందన్నారు. రోడ్లు పూర్తిగా అధ్వాన్నంగా ఉన్నాయని వాటి మరమ్మత్తుల కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య, జిల్లా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ కాజ్వేకు మోక్షం ఎప్పుడు

## ఇబ్బంది పడుతున్న జంట గ్రామాల ప్రజలు

## వర్షం వస్తే అంతే...?

**ప్రభాతవార్త- నల్లబెల్లి:** రాష్ట్ర ప్రభుత్వం మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలకు పక్కా రోడ్లను నిర్మించాలని అనేక నిధులను కేటాయించి ప్రతిష్టాత్మకంగా పనులు చేపట్టినప్పటికి కొంత మంది అధికారులు ఆ రోడ్డుకు సంబందించిన సమస్యలపై దృష్టి పెట్టకపోవడం, వాటిని గుర్తించకపోవడంతో రోడ్లపై ఉన్న కాజ్వేలు బీటలు బారిన, మరో పక్క శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాథుడు కరువైన సంఘటన మండల కేంద్రంలోని రేలకుంట గ్రామం నుండి ములుగు జిల్లా మహ్మద్‌గౌస్‌పల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. గత ఐదు సంవత్సరాల క్రితం ములుగు జిల్లా మహ్మద్ గౌస్‌పల్లె గ్రామం నుండి నల్లబెల్లి మండలం రేలకుంట్ల నందిగామ గ్రామాల మీదుగా దుగ్గొండి మండల కేంద్రం వరకు రోడ్డు విస్తరణ పనులు జరిగాయి. ఈ నేపథ్యంలో మధ్య మధ్యలో ఉన్నటువంటి లో లెవల్ కాజ్వేలకు సంబందించిన సమస్య గత 10, 12 సంవత్సరాలుగా ఇట్లాగే ఉండటంతో సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే ఈ రెండు గ్రామాల నుండి వేరే గ్రామాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యాడని జంట గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గత రెండు నెలల క్రిందట ఎడతెరిపి లేని వర్షాలతో పూర్తిగా దెబ్బతిన్న కాజ్వే పై నుండి నడిచి వెళ్లాలన్నా ద్విచక్ర, పెద్ద వాహనాలతో వెళ్లాలన్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి రెండు సందర్భాలలో దీనిపై వాహనదారులు కొట్టుకుపోయిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఇంతా జరుగుతున్నప్పటికి ఇంత పెద్ద లో లెవల్ కాజ్వేకు కొత్త కాజ్వేను ఏర్పాటు చేయడం కోసం సంబందిత అధికారులు నివేదికలు తయారు చేయకపోవడం పట్ల ఆంతర్యమేమిటని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా శిథిలావస్థకు చేరుకున్న ఈ అతి పొడవైన లో లెవల్ కాజ్వేను పకడ్బందీగా నాణ్యతతో కూడిన ప్రమాణాలతో నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని జంట గ్రామాల ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి



**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**రూ.7కోట్ల నిధులతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన**

**నాలుగు మండలాలకు అనుసంధానం**

**మోరాంచ వాగుపై బ్రిడ్జి నిర్మాణంతో తొలగనున్న ప్రయాణ కష్టాలు**

**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**చిట్యాల, డిసెంబర్ 5, ప్రభాతవార్త** మండలంలోని నైన్‌పాక, భూపాలపల్లి మండలం నేరేగుపల్లి గ్రామ సరిమద్దుల్లో ఉన్న మోరాంచవాగుపై బ్రిడ్జి నిర్మాణం దశాబ్దాల కాలంగా కలగా మారింది. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రత్యేక కృషితో ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈమేరకు ఎమ్మెల్యే పంచాయతీ రాజ్ శాఖ నుండి విడుదలైన రూ.7కోట్ల నిధులతో బ్రిడ్జి నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. భూపాలపల్లి మండలం నేరేడుపల్లి, చిట్యాల మండలం నైన్‌పాక గ్రామ శివారులలో మోరాంచవాగు నిత్యం ప్రవహిస్తూ ఉంటుంది. వర్షాకాలంలో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతూ ఉంటాయి. మొగుళ్లపల్లి, టేకుమట్ల, చిట్యాల మండలాలకు చెందిన ప్రజలు నిత్యం నేరుడుపల్లి మీదుగా వెళ్తూ అనేక ఇబ్బందులకు గురౌతు ఉంటారు. ప్రజల ప్రయాణ భారాన్ని గ్రహించిన ఎమ్మెల్యే ఈవిషయాన్ని సిఎం కేసిఆర్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. స్పందించిన మంత్రి దయాకర్ రావు గ్రామాలను అనుసంధానం చేసేందుకు, ప్రయాణీకుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని పంచాయతీరాజ్ శాఖ నుండి రూ.7కోట్ల నిధులను కేటాయించినట్లు ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. వచ్చే వర్షాకాలం నాటికి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి జాప్యం చేయబోదనడానికి ఈసంఘటన నిదర్శనమని స్పష్టం చేశారు. మోరాంచ పరివాహక ప్రాంతాలలో వేలాది ఎకరాల ఆయకట్టు సాగు అవుతుందని, అటు ప్రయాణికుల, రైతుల కష్టాలు త్వరలో శాశ్వతంగా తీరబోతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని, పార్టీ చేసే అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, భూపాలపల్లి జెడ్పీ వైస్ ఛైర్‌ఫర్సన్ శోభ-రఘుపతి రావు, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గణపతి, నేరేడుపల్లి సర్పంచ్ దానవేన రమ-రమేష్, ఎంపిటీసీ అప్పం రజిత-కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌లు తొట్ల లక్ష్మి-ఐలయ్య, పులి వెంకట్, భాస్కర్, కసిరెడ్డి సాయు సుధా-రత్నాకర్ రెడ్డి, పులి సునీత-అంజిరెడ్డి, పోల వీణ-పోషాలు, ఎంపిటీసీలు జంబుల తిరుపతి, కట్టెకోళ్ల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, నాయకులు పుల్లూరి సతీష్, గుండా రవీందర్, కో-ఆప్షన్ సభ్యుడు రాజ్ మహ్మద్, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రామయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేంద్రీయఎరువుల వాడకం ద్వారా నేలను పరిరక్షించుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**రఘునాథపల్లి, డిసెంబరు5 ప్రభాతవార్త :** సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా నేలను పరిరక్షించుకోవచ్చు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిడిగొండ రైతువేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచనేల దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లాలో 62రైతు వేదికలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం సేంద్రీయ ఎరువులు వాడకం ద్వారానే నేలను పరిరక్షించుకోవచనచని అన్నారు. అవసరానికి మించి రసాయనాలు వాడడం ద్వారా నేల యొక్క సాంద్రత శక్తి కోల్పోతుందని అన్నారు. రైతులు ఒకేవిధమైన పంటలు కాకుండా వివిధ రకాల పంటలు వేయడం ద్వారా, పంటల మార్పిడి ద్వారా, భూసార శక్తిని పెంపొందించుకోవచ్చునని అన్నారు. నేల పరిరక్షణపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి వ్యవసాయశాఖ ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు చేపడుతుందని సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చిరొట్ట తదితర వాటిని వాడడం ద్వారా నేలను రక్షించుకోవచ్చునని అన్నారు. పంటలు వేసేముందు నేల పరీక్షచేసి ఏ పంట వేస్తే దిగుబడి నేల సాంద్రతను బట్టి ఆ పంటలు వేయాలని కలెక్టర్ తెలిపారు. నేలను కాపాడుకుంటే వ్యవసాయం పాడి పరిశ్రమలు బాగుంటాయని అందుకు అందరూ నేలను రక్షించాలని నేలకు పరీక్షలు చేయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి.వినోద్‌కుమార్, స్థానిక సర్పంచ్ లక్ష్మీ, ఎంపీటీసీ కవిత, రవి, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఆదర్శ విద్యార్థులు

## అభినందించిన డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి




**కాటారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త** జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులను కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి సోమవారం అభినందించారు. లైఫై టెక్నాలజీతో పరికరాన్ని రూపొందించిన విద్యార్థులు యశ్వంత్, రిషిత్‌లను మ్యాథమెటిక్స్ ఆవిష్కరణల్లో రాణించిన దాక్షాయని, ప్రహర్షిణీలకు షీల్డ్‌లను అందజేశారు. నూతన ఆవిష్కరణలతో ప్రాజెక్టులను రూపొందించి రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలని డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎనలేని ప్రతిభ ఉందని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ఉపాధ్యాయులు బీఏ రావు, వెంకట్, రోహిత్, వేణు, ప్రసాద్, శిరీష తదితరులు ఉన్నారు.

# ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలి

**కేసముద్రం, డిసెంబర్ 5, ప్రభాతవార్త** రైతులు క్రమం తప్పకుండా భూసార పరీక్షలు చేయించుకోవాలని టెక్నికల్ వ్యవసాయాధికారి జి.సారయ్య కోరారు. మృత్తిక దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని రైతు వేదికల్లో సోమవారం అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఆ సమావేశాల్లో పాల్గొన్న అధికారి మాట్లాడుతూ రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. దీనివల్ల భూసారం నశించిపోకుండా ఉంటుందనా న్నరు. ఈ సమావేశాల్లో రైతుబంధు జిల్లా కమిటి సభ్యుడు యాకుబ్‌రెడ్డి, ఎఓ వెంకన్న, ఏపిఎం రాజీవ్, ధనసరి సిఇఓ మల్లారెడ్డి, ఎఇఓ రాజేందర్ పాల్గొన్నారు.